మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL / 25 / A4284

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 71 | 05 గురువారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు

వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ
- కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు
- తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్
- అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటీ సీఎం
- భట్టి విక్రమార్క



02

### వేములాడ సిరిసిల్ల మున్సిపాలిటీని

## బీజేపీకి అప్పగించండి

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



04



- సన్నబియ్యం తీసుకున్న వారంతా ఓటేయాలి
- మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా
- రైతులకు గిట్టుబాటు ధరతో పాటు
- రూ.500 బోనస్ ఇస్తున్నాం
- తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్
- తెలంగాణ తల్లి మన సోనియమ్మ
- మిర్యాలగూడ ప్రచారంలో
- సీఎం రేవంత్ రెడ్డి

02

### మున్సిపల్ ఎన్నికల్లో

# కాంగ్రెస్‌నే గెలిపించండి

## లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

### నేటికి వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4(నేషనలిస్ట్ వాయిస్):** విపక్ష సభ్యుల ఆందోళనల మధ్య లోక్‌సభ గురువారం నాటికి వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. లోక్‌సభలో ప్రసంగించాల్సి ఉంది. అయితే మోదీ ప్రసంగానికి ముందే సభను స్పీకర్ గురువారానికి వాయిదా వేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండటంతో సభ బుధవారం నాడు మూడుసార్లు వాయిదా పడింది. తొలుత సభ ప్రారంభం కాగానే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ జరపాలంటూ విపక్ష సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళ పరిస్థితుల మధ్య మధ్యాహ్నం 12 గంటల వరకూ లోక్‌సభ వాయిదా పడింది.



### ముస్లింల ఓట్ల కోసం

# కాంగ్రెస్ ఆరాటం

- ఎస్సీఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు
- నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సిఎం రేవంత్
- మహబూబ్‌నగర్ ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 4(నేషనలిస్ట్ వాయిస్):** తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. మిగతా 2 లో

### అర్హులైన వారందరికీ

# ఇందిరమ్మ ఇళ్లు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ



**ఖమ్మం,ఫిబ్రవరి 4(నేషనలిస్ట్ వాయిస్):** తెలంగాణ లో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇప్పటికే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేయగా, రెండో జాబితా పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. త్వరలో రెండో విడత లబ్దిదారుల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ ఈ విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఉరాజకీయాలను పక్కనపెట్టి పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. మొత్తం 4 విడతల్లో లబ్దిదారుల ఖాతాల్లో ఆ మొత్తం నిధులు జమ చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పేదలు ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టారు. మరికొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు సైతం పూర్తయ్యాయి.



02

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము
- కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం

## రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

- అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులే నిదర్శనం
- ఏడాదిన్నర కాలంగా ప్రజలను
- మభ్యపెడుతున్న బాబు
- తిరుమల నెయ్యిలో జంతువు కొవ్వు
- అంటూ దుష్ప్రచారం
- దేవుడంటే భయం, భక్తి లేకుండా రాజకీయాలు
- కులమతాలను రెచ్చగొట్టేలా ఫ్లెక్సీల
- ఏర్పాటు అభ్యంతరకరం
- అంబటి కుటుంబాన్ని పరామర్శించిన
- మాజీ సిఎం జగన్



02

# సంపాదకీయం

## గాడితప్పుతున్న పార్లమెంట్ సమావేశాలు !

పార్లమెంట్ సమావేశాలు గాడి తప్పాయి. సభలో చర్చలకు ఆస్కారం లేదు. రూల్స్ పాటించడం లేదు. అటు ప్రభుత్వం, ఇటు విపక్షం రెండు పక్షాలు కూడా పంతాలకు పోతూ ప్రజాధనాన్ని, సమయాన్ని వృధా చేస్తున్నాయి. పోడియంలోకి దూసుకుని రావడం, అరవడం, కేకలు పెట్టటం సభనుంచి వెళ్లిపోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో కాంగ్రెస్ చెప్పాలి. గత మూడు రోజులుగా ఇదే తంతు సాగుతోంది. గతంలో లాగానే ఈ బడ్జెట్ సమావేశాల్లో కూడా ఇది కనిపిస్తోంది. సమస్యలను చర్చించడానికి ఉన్న పద్దతులను వదిలేసి కాంగ్రెస్ సభాస్తంభన అస్త్రాన్ని ఉపయోగించుకుంటోంది. కేవలం సభా కార్యక్రమాలకు అవరోధం లేదా, అంతరాయం కల్పించడం ద్వారా సభా కార్యక్రమాలు సాగకుండా చేస్తోంది. గతంలో అనేక సందర్భాల్లో ఇదే పద్దతిని అవలంబించింది. సాధారణంగా బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ, ఆ తరవాత బడ్జెట్‌పై చర్చలు ప్రధానంగా ఉంటాయి. ఈ సందర్భంగా ఏదేని అంశాన్ని చర్చించే అవకాశం ఉంటుంది. కానీ కాంగ్రెస్ చర్చ కోరుకోవడం లేదు. కేవలం రచ్చనే కోరుకుంటోంది. దీంతో ప్రచారం వస్తుందన్న ధీమాలో ఉంది. ఇకపోతే ప్రధానంగా మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకం ఆధారంగా చైనా సరిహద్దుల్లో పరిస్థితులు, అమెరికాతో ఒప్పందం పైనా చర్చించాలని రాహుల్ లేదా కాంగ్రెస్ కోరుకుంటోంది. అయితే దీనికి కొన్ని రూల్స్ ఉన్నాయి. ఈ మేరకు చర్చకు ప్రతిపాదించి, చర్చ చేయవచ్చు. ఇకపోతే అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రభుత్వం ప్రకటన చేయకముందే కాంగ్రెస్ యాగీ చేస్తోంది. ఇంతకాలం ట్రేడ్ డీల్ జరగనందుకు మోడీపై దుమ్మెత్తిపోసారు. మన సమస్యలపై పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు ట్రేడ్ డీల్ కుదరగానే అదేదో ద్రోహం జరిగినట్లుగా లేదా మోడీ అమెరికాకు అమ్ముడు పోయినట్లుగా ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటనకు సిద్దంగా ఉన్న సమయంలోనే సమావేశాల్లో రచ్చ చేయడం కాంగ్రెస్÷–కే చెల్లింది. అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్సోషల్ మీడియాలో ప్రకటించటం, ఆ తరువాత మన ప్రధాని మోడీ అవునన్నట్టుగా ట్రంప్‌నకు ధన్యవాదాలు చెప్పుకోవటం జరిగింది. భారతదేశ ఆత్మగౌరవాన్ని, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించేదిగా ఉన్నదీ లేనిదీ చర్చిస్తే తెలుస్తుంది. ఏకపక్షంగా అదనపు సుంకాలు విధించటం దగ్గర నుంచి మన ఆర్థిక వ్యవస్థను అవహేళన చేయటం దాకా ట్రంపు సాగించిన బెదిరింపులపై భారత్ ఓపిక పట్టింది. యూరోపియన్ యూరియన్‌తో ఒప్పందం కుదరగానే ఇప్పుడు ట్రంప్ దిగివచ్చారు. అయితే దీనిని సానుకూలంగా చూడాల్సి విపక్షాలు ప్రభుత్వం లొంగిపోయిందని విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమో సమాధానం చెప్పాల్సిందే! దేశ అవసరాలను బట్టి, అవకాశాలను బట్టి మనం వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవటం సాధారణ విసయం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఇదే చేస్తుంది. నిజానికి అహంకారపూరితంగా అమెరికా అధ్యక్షుడు బెదరింపు ధోరణితో వ్యవహరించారు. మన దేశం చౌకగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుంటే– వద్దని అడ్డం పడ్డాది. మన దేశ రైతాంగాన్ని దారుణంగా దెబ్బ తీసేవిధంగా తన వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. మనం ఏయే దేశాలతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉండాలో, కూడదో అదే నిర్దేశించాలని చూశారు. . ఇలాంటి తలబిరుసు పెత్తనానికి భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవొంచకూడదని నిర్ణయించి, ఇంతకాలం ట్రేడ్ డీల్‌ను పక్కన పెట్టింది. పాకిస్తాన్–ఇండియా యుద్దాన్ని తానే ఆపానని ట్రంప్ అనేకసార్లు ప్రకటించుకున్నా, భారత్‌పై సుంకాలను భారీగా విధించినా, అక్రమ వలసల పేరిట భారతీయులకు సంకెళ్లు వేసి, దేశంలో దించిపోయినా– భారత్ ఓపిక పట్టింది. ఇప్పుడు కూడా ట్రంప్ ప్రకటించేదాకా ఒప్పందంపై మనం ముందుకు రాలేదు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ఎన్నికయ్యాక– తన దారిలోకి రాని దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించటం ఒక వ్యూహంగా ఎంచుకున్నాడు. కెనడా, బ్రిటన్, దక్షిణ కొరియా వంటి మిత్రదేశాలపైనా, రష్యా, చైనా వంటి పోటీ దేశాలపైనా విరుచుకుపడ్డాడు. సుంకాల విధింపుతో ఆయా దేశాల వాణిజ్యానికి తాత్కాలికంగా నష్టం కలిగించారు. అయితే ధరలు పెరిగి అమెరికా పౌరులకు కూడా అంతే సమస్య ఎదురవుతుంది. దీంతో, ట్రంప్ దూకుడుకు వ్యతిరేకంగా అమెరికాలోనూ పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. సుంకాలు ఎదుర్కొన్న అనేక దేశాలు సైతం అదే పద్ధతిలో సమాధానం చెప్పాయి. నీకు మేమంత దూరమో మాకు నువ్వూ అంతే దూరం అని సమాధానం ఇచ్చాయి. భారత్ కూడా అదే పద్దతిని అవలంబించింది. మోడీ ప్రభుత్వం ఏ మాత్రం లొంగుబాటుకు ఒప్పుకోలేదు. మనపట్ల అమెరికాలోనే సానుకూలత వ్యక్తం అయ్యింది. అమెరికాలో ఒత్తిడి తట్టుకోలేక ట్రంప్ భారత్‌తో ఓ రకంగా కాళ్ళ బేరానికి వచ్చాడని చెప్పుకోవాలి. అంతేగానీ భారత్ పరువు పోయిందని, మోడీ లొంగిపోయాడని విమర్శించే వారికి అంతర్జాతీయ వ్యవహారాలు తెలియవను కోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు ముందున్నారు. ట్రంప్ బెదరింపులకు లొగివుంటే ఎప్పుడో ఒప్పందం ఖరారు అయ్యేది. అయితే ఇవన్నీ చర్చించాల్సిన అంశాలే. కాదని ఎవరూ అనడం లేదు. పార్లమెంటులో చర్చకు ముందే గలాభా సృష్టించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ పైత్యాన్ని చాటుకుంది. మోడీ ప్రకటన చేసే వరకు ఆగాలి. తాము కోరుకున్నట్లు ఇప్పుడే..

# అభివృద్ధియే మా ప్రధాన లక్ష్యం

## - మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

**జోగులాంబ గద్వాల జిల్లా/ఫిబ్రవరి 04(నేషనలిస్ట్ వాయిస్):**

అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వివిధ వార్డుల్లో తిరుగుతూ అక్కడి ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్,ఏ సంపత్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అని,ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది,ఐజ పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇప్పటికే 600 ఇండ్లను ఐజ కి ఇచ్చాం అని, ఇపుడు పోటీలో ఉన్న 20 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా 600 ఇండ్లు ఐజా పట్టణానికి మంజూరు చేస్తామని సంపత్ కుమార్ తెలిపారు.పేదోళ్ల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఐజ పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం కోసం కొద్ది రోజుల క్రితమే 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు టెండర్లు పిలవడం జరిగిందని సంపత్ కుమార్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ విద్యావంతులను యువకులను రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది కనుక వారిని గెలిపించి మీ మీ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాల్సిందిగా సంపత్ కుమార్ ఓటర్లను కోరడం జరిగింది.ఐజ పట్టణంలో హైమాస్ లైట్లను ఏర్పాటు చేసి ఐజను వెలుగుల మధ్య నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని,ఐజ అభివృద్ధి లక్ష్యంగా ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో మీ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.మార్చి 30 తర్వాత నుంచి అర్హులందరికీ పెన్షన్ ఇచ్చే బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ సంపత్ కుమార్ తీసుకుంటారు అని తెలిపారు.లైట్ కావాలన్నా రోడ్డు కావాలన్నా,మోరికట్టాలన్న బస్సు కావాలన్నా,రేషన్ కార్డు కావాలన్నా,సన్న బియ్యం కావాలన్నా,రుణాలు కావాలన్నా, అది కేవలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మాత్రమే సాధ్యమవుతుంది కనుక ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచి విలువైన ఓట్లు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సంపత్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ పరిధిలో పోటీ చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు,మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,సింగిల్ విండో మాజీ చైర్మన్ సంకపురం





రాముడు,రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి,మేడికొండ లక్ష్మీ కాంతారావు,నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 4(నేషనలిస్ట్ వాయిస్):**

రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21

మొదటిపేజీ తరువాయి

వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బ్జడెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్–ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావత్ చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్ధిదారులంతా కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు.

మొదటిపేజీ తరువాయి

# రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

**గుంటూరు,ఫిబ్రవరి 4(నేషనలిస్ట్ వాయిస్):**

సీఎం చంద్రబాబు ఏడాదిన్నరగా కావాలనే ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం చేపట్టారని సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. తిరుమల లడ్డు నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని రకరకాలుగా ప్రచారం చేశారని, చివరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అసత్య ప్రచారం చేశారని అసహనం వ్యక్తం చేశారు. దేవుడంటే ఏమాత్రం భయం, భక్తి లేకుండా రాజకీయాలు చేశారని ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజని మీద దాడులు చేశారని.. వారు చేసిన తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇదే ప్రభుత్వం ఎప్పుడూ ఉండదని, వచ్చే మూడేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి.. ఆయన కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు.వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ? 'రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తుంది. భయానక వాతావరణంలో పాలన జరుగుతుంది. అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చూస్తే జంజిల్ రాజ్యం ఏ స్తాయిలో ఉందో తెలుస్తుంది. అంబటి, జోగి, కాకాణిలు చేసిన తప్పేంటి?. ప్రశ్నిస్తున్నారని మా వాళ్ళపై దాడులు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు కుట్ర పూరితంగా జంతువుల కొవ్వు అని తప్పుడు ప్రచారం చేసాడు. ఆవు, పంది, చేప కొవ్వు అంటూ ఉద్దేశ్య పూర్వకాలంగా దేవుడి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేసారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గారికి దేవుడంటే భయం భక్తి లేవు. దుర్మార్గంగా తప్పుడు ప్రచారం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు
ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీబ్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు.

మొదటిపేజీ తరువాయి

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(నేషనలిస్ట్ వాయిస్):**

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము బుధవారంనాడు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రాజ్యాంగంలోని 356వ అధికరణలోని క్లాజ్ (2) ద్వారా తనకు సంక్రమించిన అధికారాలతో 2025 ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ జారీ చేసిన ఆదేశాలను రద్దు చేస్తున్నట్టు రాష్ట్రపతి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరి 4వ తేదీ నుంచి తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు. జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడకడంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గతేడాది రాజీనామా చేశారు. దీంతో తొలుత 6 నెలలపాటు అక్కడ రాష్ట్రపతి పాలన విధించి మరోసారి దానిని పొడిగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం చేపట్టిన సన్నాహకాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర శాసనసభా పక్ష నేతగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్‌ను ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో 62 ఏళ్ల ఖేమ్‌చంద్ మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మణిపూర్ రాజకీయాల్లో బీజేపీ కీలక నేతగా ఖేమ్‌చంద్ పేరు తెచ్చుకున్నారు

# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

**హైదరాబాద్,ఫిబ్రవరి 4(నేషనలిస్ట్ వాయిస్):**

తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ పక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు.

# కల్యాణలక్ష్మి,షాదీ ముభారక్ 135 చెక్కుల పంపిణీ

- కోటి ముప్పై ఐదు లక్షల పదిహేను వేల ఆరువందల అరవై రూపాయలు లబ్దీదారుల ఖాతాల్లో జమ:షేక్ సాబేర బేగం

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డిపేట/ఫిబ్రవరి 04(నేషనలిస్ట్ వాయిస్):**

మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాదీ ముభారక్ పథకం కింద మంజూరు అయిన 135 చెక్కులను తహసిల్దార్ సుజాత ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ షేక్ సాబేర బేగం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన మండలానికి నిరుపేద ఆడబిడ్డల పెళ్ళికి ఆ కుటుంబానికి సహాయం చేయాలనే సత్సంకల్పంతో కల్యాణలక్ష్మి,షాదీ ముభారక్ పథకం కింద ఒక కోటి ముప్పైఐదు లక్షల పదిహేను వేల ఆరువందల అరవై రూపాయలు లబ్దీదారుల ఖాతాల్లో జమ చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని అందుకే రాష్ట్రంలో మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ విద్యుత్తుకు 200 యూనిట్ల వరకు కరెంట్ ఉచితం,ఉచిత సన్నబియ్యం పంపిణీ,రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ పెట్రోల్ బంకులు,బస్సులు,కుటీర పరిశ్రమలు,పెట్టుకోవటానికి ప్రభుత్వం సహకరిస్తుందని, పొదుపు సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తుందని, పొదుపు సంఘంలోని మహిళలకు పది లక్షల రూపాయల వరకు జీవితభీమా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందని అన్నారు. కళ్యాణలక్ష్మీ,షాదీ ముభారక్ చెక్కుల మంజూరికి కృషి చేసిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,కలెక్టర్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రావణ్ కుమార్,తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్





లు,ఉపసర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,చెన్ని బాబు, గుర్రాల రాజిరెడ్డి,బండారి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న చరవాణి ని అప్పగించిన పోలీసులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డిపేట/ఫిబ్రవరి 04(నేషనలిస్ట్ వాయిస్):**

ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన దీటి నర్సయ్య తన చరవాణి పోగొట్టుకోగా,అట్టి చరవాణి గురించి స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా గంటల వ్యవధిలో అట్టి మొబైల్ ఫోను ను టెక్నికల్ సహాయంతో సెల్ఫోన్ లొకేషన్ ట్రేస్ చేసి అక్కడికి వెళ్లి బ్లూ కోట్ కానిస్టేబుల్ సాయి విహార్, హోంగార్డు శంకర్ లు అక్కపల్లి శివారులో గుర్తించి బాధితుడికి అప్పగించినారు.బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపినారు.ఈ సందర్భంగా ఎస్సై రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టు కున్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరారు.



## ప్రజలలో శాస్త్రీయ ఆలోచన పెంపొందించే విధంగా స్ఫూర్తి ఆర్గనైజేషన్ కృషి

- స్ఫూర్తి ఆర్గనైజేషన్ తో సంస్కృతి కళాశాల అవగాహన ఒప్పందం:ప్రిన్సిపాల్ జానకి రాములు

**ఘట్కేసర్ ఫిబ్రవరి 04(నేషనలిస్ట్ వాయిస్):**

సమాజాన్ని పట్టి పీడిస్తున్న పలు రుగ్మతల నివారణ కోసం స్ఫూర్తి ఆర్గనైజేషన్ తో సంస్కృతి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కలసి సామాజిక శ్రేయస్సు కోసం పనిచేయనున్నట్లు సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జానకి రాములు అన్నారు.మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్,ఘట్కేసర్ డివిజన్ పరిధి కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలతో స్ఫూర్తి ఆర్గనైజేషన్ బుధవారం సామాజిక అవగాహన ఒప్పందం జరిగింది.ఈ మేరకు ప్రిన్సిపాల్ జానకి రాములు మాట్లాడుతూ సామాజిక శ్రేయస్సు కోసం పనిచేసే సంస్థలతో కలసి పని చేయడానికి సంస్కృతి ఎన్ఎస్ఎస్ విభాగం సిద్దంగా ఉంటుందని గుర్తు చేశారు.ప్రజలలో శాస్త్రీయ ఆలోచన పెంపొందించే విధంగా స్ఫూర్తి ఆర్గనైజేషన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.అంతకు ముందు స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య మాట్లాడుతూ సంస్కృతి విద్యా సంస్థలతో కలసి పని చేయడానికి స్ఫూర్తి ఆర్గనైజేషన్ కు అవకాశం కల్పించిన ఛైర్మన్ రమణారెడ్డి,డైరెక్టర్ ఎం.రమాకాంత్ రెడ్డి,ప్రిన్సిపాల్ జానకి రాములు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సామాజిక అంశాలపై విస్తృత ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టడానికి ఎన్ఎస్ఎస్ విభాగాల సహకారం ఎంతో అవసరమని,ఆ దిశగా వివిధ విద్యా సంస్థల ఎన్ఎస్ఎస్ విభాగాలతో అవగాహన ఒప్పందాలు చేసుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. సామాజిక శ్రేయస్సు కోసం కలసి వచ్చే సంస్థలతో పనిచేయడానికి ఆర్గనైజేషన్ సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్కృతి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె.శశిధర్,ఎన్ఎస్ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ హరిప్రసాద్,ఎల్ అండ్ డిహెడ్ పి.అరుణ్ రెడ్డి,ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి కందిసత్యనారాయణ, సభ్యులు మేకల సురేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## వడ్డేపల్లి మున్సిపాలిటీలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

**జోగులాంబ గద్వాల/ఫిబ్రవరి 04 (నేషనలిస్ట్ వాయిస్):**

అలంపూర్ నియోజకవర్గశీ వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోనీ వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటికి,గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించండి అని ప్రచారం చేసిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు,ఓటర్లతో అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని,కెసిఆర్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలలో సగం వరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రవేశ పెట్టలేదని దయచేసి కాంగ్రెస్ మాయ మాటలను నమ్మి ఓటు వేసి మోసపోకండి అని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని

టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 4(నేషనలిస్ట్ వాయిస్):**

పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు‘ అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కల్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో పవన్ కల్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. ఆంధ్రాలో రాజకీయాలు చేసుకుంటే మంచిదని పీసీసీ చీఫ్ సూచించారు.

## గాలం గుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నూతన కమిటీ ఏకగ్రీవం

**(నేషనలిస్ట్ వాయిస్): ఎల్లారెడ్డిపేట:**

రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని గాలంగుట్ట ఆంజనేయస్వామి ఆలయ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గోగూరి చిన్న శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు గా దాసరి పవన్ కుమార్,ప్రధాన కార్యదర్శి గా మద్దివేణి కృష్ణ,కోశాధికారిగా డీలర్ చంద్రం,కార్యవర్గ సభ్యులుగా దొంతవేణి మనోహర్, కాసుల రాము,పెంజర్ల ప్రభుదాస్, దాసరపు అశోక్,కొండ దేవాగౌడ్,పిల్లి రవి,పాటి నర్సింలు, రాచర్ల పవన్ శర్మ లను సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ సమక్షంలో గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గత ఆలయ కమిటీ కి ధన్యవాదాలు తెలిపి శాలువాలతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు.వీరికి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ లు పాశం దేవరెడ్డి,పెంజర్ల దేవయ్య,యువ నాయకులు గుర్రాల రాజిరెడ్డి, కొండ ఆంజనేయులు గౌడ్, తదితరులు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



## వికలాంగుడికి మూడు చక్రాల స్కూటీ అందించిన ప్రభుత్వం

- దరఖాస్తు చేసుకున్న ఆరునెలల్లోపే స్కూటీ అందజేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు: మేడిశెట్టి రాజశేఖర్

**రాజన్నసిరిసిల్ల/ఎల్లారెడ్డి పేట/ ఫిబ్రవరి 04(నేషనలిస్ట్ వాయిస్):**

గత ప్రభుత్వంలో పలుమార్లు మూడు చక్రాల వాహనం కావాలని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నా లబ్ధి చేకూరలేదని ఎల్లారెడ్డి పేట మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు మెడిశెట్టి రాజశేఖర్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్నాక ఆరు నెలల లోపే మూడు చక్రాల స్కూటీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగుల కార్పొరేషన్ ద్వారా గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందజేసిందని అందుకు సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు ప్రభుత్వ విఫ్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి కి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాని రాజశేఖర్ బుధవారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలసి మీడియాతో తన అభిప్రాయాన్ని వెల్లడించారు.



## పుడమి స్కూల్లో విద్యార్థుల నైపుణ్య ప్రదర్శన

**ఘట్కేసర్ ఫిబ్రవరి 04(నేషనలిస్ట్ వాయిస్):**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ లో పుడమి స్కూల్ లో బుధవారం విద్యార్థుల చేత నైపుణ్య ప్రదర్శన నిర్వహించారు.శ్రీ సాయి శ్రీనివాస ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్లు సంజీవ్ రావు,కిరణ్ కుమార్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రిన్సిపాల్ అఖిలేష్ గౌడ్ తో కలిసి సైన్స్ ఫెర్ ప్రారంభించారు. ప్రిన్సిపల్ రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల శిక్షణతో నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులు సైన్స్ ఫెర్లో పాల్గొని తమ ప్రతిభను కనపరుస్తూ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.తమ పిల్లల నైపుణ్యం చూసి వారి తల్లిదండ్రులు మురిసిపోయారు.ఈ కార్యక్రమంలో పుడమి స్కూల్ డైరెక్టర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రాజేశ్వరి, సురేఖ,రజని,పద్మ,పూజ,సన, రమ్య,పరమజ్యోతి,వైష్ణవి పాల్గొన్నారు.ఈ మేరకు నైపుణ్య ప్రదర్శన నిర్వహించడం పట్ల ప్రిన్సిపల్ రాకేష్ ని పలువురు అభినందించారు.





# ఇందిరమ్మ రాజ్యంలోని పేదల బతుకులు బాగుపడతాయి

-పదేళ్ల బిఆర్ఎస్ పల్లెల్లో చేసింది శూన్యం

-కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

-పార్టీ అభ్యర్థులు ఉంటేనే అభివృద్ధి సాధ్యం

-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు..

**మెదక్/ఫిబ్రవరి 04/(నేషనలిస్ట్ వాయిస్):**

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల బతుకులు బాగుపడతాయని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని 5,16,17,18,19 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే అని రంగాల్లో వెనుక బడిన మెదక్ ను అభివృద్ధి బాటలో తీసుకెళ్తారని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.పదేళ్ల కాలంలో మెదక్ ను అన్ని రంగాల్లో దోచుకున్నారే తప్ప ప్రజల కు అవసరమైన పనులు చేసిన సందర్భాలు లేవన్నారు. అందుకోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే మెదక్ ను అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తారని ఆయన ప్రజలకు హామీలు ఇచ్చారు.ప్రజలు బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు నమ్మి మోసపోకుండా చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్-చిట్‌పై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,ఫిబ్రవరి 4(నేషనలిస్ట్ వాయిస్):**



ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితం అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టేయడంపై కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాసి గోడదూకిన ఎమ్మెల్యేలపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకోకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ఓవైపు జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల వేళ అసలు కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి దుమ్మెత్తిపోస్తున్న తరుణంలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమే. పంచాయతీ ఎన్నికల్లో తగిలిన ఘోరమైన ఎదురుదెబ్బతో కోలుకోని కాంగ్రెస్ పార్టీ బైఎలక్షన్స్ అంటే భయపడుతోందని అర్థమైపోయింది. మున్సిపల్ ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి వైఫల్యాలు, మోసాలపై పట్టణ ప్రజల్లో పెద్దఎత్తున వెల్లువెత్తుతున్న ఆగ్రహాన్ని చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని తేలిపోయింది. పార్టీ ఫిరాయింపుల సూత్రధారి ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి మౌనం వహిస్తున్న రాహుల్ గాంధీకి ఇకనుంచి రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే నైతిక హక్కు లేదు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినా ఒక్కరిపై కూడా చర్య తీసుకోకుండా సీఎం నడిపిస్తున్న ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రజాక్షేత్రంలోనే గుణపాఠం తప్పదని పేర్కొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో పురపోరులో జోరు బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి ఎక్కడిక్కడ ప్రచారంలో నేతలు బిజీ

**నిజామాబాద్,ఫిబ్రవరి4(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కుట్రలు, కుతంత్రాలతో ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి మున్సిపల్ ఎన్నికలే నాంది పలుకుతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. పార్టీ అభ్యర్థులు ఐక్యతతో పనిచేసి ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయనిమాజీ మంత్రి అన్నారు. తెలంగాణను బీడు భూమిగా మార్చిన కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్‌తోనే నగర అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు కేసీఆర్ పాలననే కోరుకుంటున్నారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఇదిలావుంటే పురపాలక ఎన్నికలకు భారత రాష్ట్ర సమితి పక్కా వ్యూహంతో దూసుకుని పోతోంది. ఉమ్మడి జిల్లాలో పురపాలక పీఠాలను కైవసం చేసుకునేందుకు ముఖ్య నేతలంతా రంగంలోకి దిగారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎదురైన అనుభవాలను క్రోడీకరించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే అద్భుతమైన ఫలితాలు రాబట్టేందుకు పని చేయాలని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కీలకమైన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటుగా ఆర్మూర్, బోధన్, భీంగల్ పురపాలక పీఠాలపై గులాబీ జెండాను ఎగురవేసేందుకు నేతలంతా రంగంలోకి దిగారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తన నియోజకవర్గంలోని భీంగల్ మున్సిపాలిటీని స్వాధీనం చేసుకునేందుకు అడుగులు వేస్తున్నారు. గెలుపు గుర్రాలనే ఎంపిక చేసి బరిలోకి దింపారు.

# మహిళలు,విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించండి









-సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు.

-విద్యాసంస్థలల్లో ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో యాక్ట్ /లైంగిక వేధింపులపై అవగాహన కార్యక్రమాలు.

-మహిళలను వేధిస్తున్న పోకిరీలపై జనవరి నెలలో 02 కేసులు04, పెట్టి కేసులు నమోదు.

-మహిళలు,విద్యార్థినిలు వేధింపులకు గురైతే షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో చట్టపరమైన చర్యలు.

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్.

**రాజన్న సిరిసిల్ల/ఫిబ్రవరి 04(నేషనలిస్ట్ వాయిస్):**

విద్యార్థి నులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయ పడొద్దని, ధైర్యంగా ముందు కు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో, మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.జనవరి నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 02 ఛీ×=లు,04 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విద్యార్థినులు, మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని,జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచయం అయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు. మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని, మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న, ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థునులు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆక తయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యా సంస్థలల్లో ఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లే టప్పుడు, పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దే శపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

# వేములాడ సిరిసిల్ల మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి

## - కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

మొదటిపేజీ తరువాయి

కేంద్రం నుండి వరదల్లా నిధులు తీసుకొస్తా

ఎములాడ,సిరిసిల్లను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

-కాంగ్రెస్ వద్ద నిధులే లేవు...ఇచ్చిన హామీలను అమలు చేయలేదు

-బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నారు

-ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేయాలి

-బీఆర్ఎస్ కారు పూర్తిగా రిపేరైంది...ఇంటర్నేషనల్ మెకానిక్ వచ్చినా బాగు చేయలేరు

-అందుకే కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమయ్యారు







**రాజన్నసిరిసిల్ల/ఫిబ్రవరి04(నేషనలిస్ట్ వాయిస్):**

వేములవాడలోని నాంపల్లి, తిప్పాపూర్,మహంకాళి చౌరస్తా, సిరిసిల్ల ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. వేములవాడ,సిరిసిల్ల మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి వరదల్లా నిధులు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఎములాడ,సిరిసిల్లను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని చెప్పారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీకి నయాపైసా ఇయ్యలేదని, అసలు రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులే లేవని అన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారన్నారు. అట్లాంటి కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసపూరిత హామీలతో ఓట్ల కోసం మీ ముందుకు వస్తోందన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చుకున్నారని,ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగాలని తాము కోరుకుంటుంటే. వేములవాడ ఎమ్మెల్యే బీజేపీ నేతలను బెదిరిస్తూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే బెదిరింపులపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు ఆయనకే వంతపాడుతున్నారని అన్నారు.నా మంచితనాన్ని అలుసుగా తీసుకుంటే ఊరుకునేది లేదని,డీజీపీ,ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుందని హెచ్చరించారు.వేములవాడ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని నాంపల్లి, తిప్పాపూర్,వేములవాడ అంజనీ నగర్,మహంకాళి చౌరస్తా వద్ద జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి,బీజేపీ సిరిసిల్ల ఇంఛార్జ్ మీసాల చంద్రయ్య,జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, మాజీ అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ,రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయా సభల్లో బండి సంజయ్ మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే బీజేపీ కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తున్నారు. నామినేషన్లు వేయకుండా ఇబ్బంది పెడుతున్నడు.3 ఏళ్లు మేమే అధికారంలో ఉంటామని పోలీసులను అడ్డుపెట్టుకుని బెదిరిస్తున్నాడట. పోలీసులకు నేను చెబుతున్నా.... మేం ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని చూస్తున్నం. కాంగ్రెసోళ్ల మాటలు విని శాంతి భద్రతల సృష్టిస్తే మీరే ఇబ్బందుల్లో పడతారు. వచ్చి వేములవాడలోనే కూర్చుంటా. మీ డీజీపీ,ఎస్పీ ఇక్కడికే రావాల్సి ఉంటుంది.నా రిక్వెస్ట్ చేతగానితనంగా భావిస్తే...ఏం చేయాలో మాకు తెలుసు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు.వేములవాడలో ఆగమశాస్త్ర సంప్రాదాయాలను పాటించకుండా అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నరు.రాతితో కట్టాల్సిన ఆలయాన్ని సిమెంట్ కాంక్రిట్ తో కడుతున్నరు.అసలు ఏం చేస్తున్నరో వాళ్లకే తెలవదు.గుడి నిర్మాణం పేరుతో కాంగ్రెస్ నేతలు మోసం చేస్తున్నారు. ఎములాడ రాజన్నను దర్శించుకునే సమ్మక్క సారలమ్మ జాతర భక్తులు అల్లాడిపోయారు. భక్తులు బాధలు వర్ణణాతీతం.రెండేళ్ల పాలనలో నయాపైసా అయినా ఈ మున్సిపాలిటీకి ఇచ్చారా? ఇయ్యలే. రెండేళ్లలో పైసా ఇయ్యనోడు... ఇగ మూడేళ్లలో ఏం చేస్తాడు?బీఆర్ఎస్ పాపాలు అన్నీ ఇన్నీ కావు.రాజన్నను మోసం చేశారు.కాళేశ్వరం కూలింది.మల్లన్న సాగర్ దెబ్బతిన్నది.ఆ పాపాలన్నీ పెరిగినయ్ కాబట్టే బీఆర్ఎస్ ప్రభుత్వం కూలింది.10 ఏళ్లు రాజ్యమేలిన బీఆర్ఎస్ ప్రజల రక్తం పీల్చుకుంది.సాక్షాత్తు ఎములాడ రాజన్నకే కేసీఆర్ శఠగోపం పెట్టిండు.గుడిని అభివృద్ధి చేస్తానని మోసం చేసిండు.బీఆర్ఎస్ నేతలు ప్రజలను రాచిరంపాన పెట్టారు. అవినీతిని ఏరులై పారించారు. కేంద్రం నిధులిస్తే... కమీషన్లు దండుకుని నిధులను డైవర్ట్ చేసింది. మరి బీఆర్ఎస్ కు ఎందుకు ఓటేయాలి? మళ్లీ ఆ పార్టీకి ఎందుకు ఓటేయాలి? కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి.6 గ్యారంటీలను అమలు చేశారా? మహిళలకు రూ.2500 ఇచ్చారా? తులం బంగారం,స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇచ్చారా?... వాళ్లు ఏం చేశారని కాంగ్రెస్ కు ఓటేయాలి? అసలు కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర పైసలే లేవు. నన్ను కోసినా నయాపైసా రాదని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే మాట్లాడుతున్నడు. తెలంగాణకు తండ్రిలాంటి ముఖ్యమంత్రే చేతులెత్తేస్తే... ఇగ కాంగ్రెస్ కు ఓట్లు వేసి ఏం లాభం? అందుకే ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లాపట్టి నిలదీయండి. మీకెందుకు ఓటేయాలి? ఎట్లా అభివృద్ధి చేస్తారు? గతంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీయండి.మోదీ పేద కుటుంబం వచ్చారు కాబట్టే కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులిస్తున్నారు.ఎములాడకు 14,15 ఆర్థిక సంఘం పేరుతో 16 కోట్ల రూపాయలు ఇచ్చినం.4 కోట్లకుపైగా ఎంపీ లాడ్స్ నిధులిచ్చిన.13 కోట్ల రూపాయలకుపైగా అమ్రుత్ పథకం కింద నిధులిచ్చిన.స్వనిధి కింద 4 వేల మందికిపైగా చిరు వ్యాపారులకు స్వనిధి కింద రూ.6 కోట్లకుపైగా నిధులిచ్చినం.పేద విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లు ఇచ్చిన. టెన్త్ విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించిన.ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2 కోట్ల విలువైన అత్యాధునిక మెడికల్ ఎక్విప్ మెంట్స్ ఇచ్చిన.ఎములాడకు ప్రధానిని తీసుకొచ్చిన. మున్సిపాలిటీని అప్పగిస్తే ఎములాడకు పెద్ద ఎత్తున నిధులు ఇస్తానని మోదీ నాకు చెప్పారు. ఆయన మాటకు మీకు చెబుతున్నా... నిధులు ఇచ్చేది మోదీ... తెచ్చేది నేను.వడ్డించోడు మనోడైతే ఆఖరి బంతిలో అన్ని వడ్డీస్తారు. కాబట్టి నిధులిచ్చే, తెచ్చే బీజేపీకి ఓటేసి వేములవాడ మున్సిపాలిటీని మోదీకి అప్పగించాలని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మి మోసం పోవద్దు. ఈనెల 11న జరిగే పోలింగ్ లో పువ్వు గుర్తుకు ఓటేసి మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని బీజేపీకి గెలిపించండి. మళ్లీ చెబుతున్నా... మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే.. కేంద్రం నుండి వరదలా నిధులు తెచ్చే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు.

# పందితో కుక్కపిల్లల అనూహ్య అనుబంధం

## కొలనూరులో హృదయాన్ని హత్తుకున్న దృశ్యం

**పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 4 నేషనలిస్ట్ వాయిస్**

ఓదెల మండలం కొలనూరు గ్రామం ఓదెల మండలం కొలనూరు గ్రామంలో ప్రకృతి వింతగా, మమకారంగా రూపుదిద్దుకున్న ఓ అరుదైన ఘటన స్థానికులను ఆకట్టుకుంటోంది. కుక్కపిల్లల తల్లి ప్రాణంతోనే ఉన్నప్పటికీ, అనుకోని పరిస్థితుల్లో గ్రామంలోని ఓ పందితో కుక్కపిల్లలకు ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడింది. ఆ పంది తన పిల్లలతో పాటు కుక్కపిల్లలను కూడా దగ్గరికి తీసుకుని, ఎలాంటి తేడా లేకుండా పాలిస్తూ చూసుకుంటోంది. కుక్కపిల్లలు పంది వద్దకు చేరి పాలుతాగడం, దాని చుట్టూ తిరుగుతూ సరదాగా ఆడుకోవడం చూసినవారిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తల్లి కుక్క జీవించి ఉన్నప్పటికీ, పంది వద్ద కుక్కపిల్లలు భద్రత, ఆప్యాయత పొందుతున్నాయి. పంది కూడా తన పిల్లలను ఎలా కాపాడుతుందో అలాగే కుక్కపిల్లలను కంటికి రెప్పలా కాపాడుతూ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. సాధారణంగా పరస్పరం దూరంగా ఉండే జంతువుల మధ్య ఇలాంటి బంధం ఏర్పడడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన జంతువుల మధ్య కూడా మమకారం, ఆప్యాయత ఉంటాయని స్పష్టంగా తెలియజేస్తోంది. మనుషులు కూడా ఈ ఘటన నుంచి ప్రేమ, సహనం, సహజీవనం వంటి విలువలను నేర్చుకోవాలనే అభిప్రాయం గ్రామస్తుల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అరుదైన దృశ్యం కొలనూరు గ్రామంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.



# రాజీవ్ బీమా ప్రాజెక్టు అవసరమైన భూ సేకరణను సకాలంలో పూర్తి చేస్తాం

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04 ,నేషనలిస్ట్ వాయిస్**

నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్, పెంట్లవెల్లి, మండలాల పరిధిలో నిర్మాణంలో ఉన్న రాజీవ్ బీమా ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియలో భాగంగా మిగిలి ఉన్న 8 హెక్టార్ల భూమిని వెంటనే సేకరించి, ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా త్వరితగతిన అప్పగించేలా జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటోంది అని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం, ఢిల్లీలోని కేబినెట్ సెక్రటేరియట్ నుండి భారత ప్రభుత్వ కార్యదర్శి (సమన్వయం) అధ్యక్షతన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ జిల్లాల కలెక్టర్లతో ్రావీ+ వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పనుల పురోగతి భూ సేకరణపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్, అమరేందర్, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,ఒడ.. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్ పెంట్లవెల్లి మండలంలో నిర్మితమవుతున్న రాజీవ్ బీమా ప్రాజెక్టు భూ సేకరణ పురోగతిపై వివరాలను కలెక్టర్ క్యాబినెట్ సెక్రటరీకి వెల్లడించారు. ప్రాజెక్టుకు అవసరమైన 59.04 హెక్టార్ల భూసేకరణ అవసరం కాగా ఇప్పటివరకు 50.39 హెక్టార్ల భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 8 .04 హెక్టార్ల భూసేకరణ పనులను పూర్తి చేసి వెంటనే ప్రాజెక్టు నిర్మాణ పనులకు అణువుగా ఉండేలా అప్పజెప్పడం జరుగుతుందని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా పరిశ్రమల అధికారి బి. సచిన్, డిప్యూటీ కలెక్టర్ భూ సేకరణ అధికారిని అరుణ రెడ్డి, కలెక్టరేట్ భూ సేకరణ విభాగపు సూపరింటెండెంట్ సి .నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘ భవనానికి భూమి పూజ

## గ్రామ సర్పంచ్ మంగమ్మ రతన్ సింగ్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04 ,నేషనలిస్ట్ వాయిస్**

ఉప్పునుంతల మండలం దేవదారికుంట తాండ గ్రామ పంచాయతీ లో 10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రామ సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ మునావత్ మంగమ్మ రతన్ సింగ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, విద్య, మహిళా సంక్షేమం, పేదల గృహావసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగమ్మ చంద్రు, పి ఆర్ ఏ ఈ మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ, గ్రామ మహిళ సమైక్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి చందర్, వార్డ్ మెంబర్లు ఇస్లావత్ బలరాం మూడవత్ మాత్రు, మూడవత్ భరత్, సి సి శ్రీనివాసులు, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరోజ, వివోఏ లు చాందిని, గ్రామ నాయకులు రతన్ సింగ్, చంద్రు, భీముడు, జైరాం, జగన్, శ్రీను, మూన్య,తావుర్య, శంకర్, బాలు, మహిళలు హస్లీ,రూప్లి, భారతి తదితరులు పాల్గొన్నారు.



# విధుల నిర్వహణలో వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలి

## శిక్షణలో నేర్చుకున్నది క్షేత్రస్థాయిలో అమలు చేయాలి,

## ప్రజల మన్ననలు పొందే అధికారులే నిజమైన పరిపాలకులు,

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04 నేషనలిస్ట్ వాయిస్**



ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిపాలనకు కేంద్రబిందువు ప్రజలే, అలాంటి ప్రజల మన్ననలు పొందాలంటే అధికార యంత్రాంగం తన బాధ్యతలను మరింత నైపుణ్యంతో, సమర్థతతో నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని అందుకు అనుగుణంగానే నైపుణ్యాల పెంపుదలకు అధికారులు క్షేత్రస్థాయి శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. హైదరాబాద్ మానవ వనరుల అభివృద్ధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో రెండో బ్యాచ్, గ్రూప్1 అధికారుల నల్లమల్ల ట్రెక్కింగ్ మరియు స్టడీ టూర్‌ను బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ శిక్షణ కేంద్రంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఒడ.. అధికారులు కేవలం నిబంధనల అమలుకే పరిమితం కాకుండా ప్రజల అవసరాలను అర్థం చేసుకుని స్పందించే దృక్పథాన్ని అలవరుచుకోవాలన్నారు. అదే నిజమైన పరిపాలనకు కొలమానం అని పేర్కొన్నారు. వేగంగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు తమ వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగు పరుచుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, సమయపాలన, స్పష్టమైన సమాచార వ్యవహారం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పారదర్శకత, నైతిక విలువలను పాటించడం ద్వారా పరిపాలనపై ప్రజల నమ్మకం మరింత బలపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా వినడం, సానుకూల దృక్పథంతో పరిష్కారాలు చూపించడం ద్వారా అధికారుల బాధ్యతలు మరింత సమర్థవంతంగా నిర్వహించగలమని అన్నారు. శిక్షణ సమయంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ప్రామాణికంగా తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా సేవలు సులభంగా అందేలా వ్యవస్థలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉంటుందని అన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా అధికారులపై గౌరవం పెరుగుతుందని, అలాంటి అధికారులు ప్రజల మన్ననలు పొందుతారని పేర్కొన్నారు. పరిపాలన అనేది ఒక్క రోజులో సాధ్యమయ్యేది కాదని, అది అధికారుల నిరంతర కృషి, నైపుణ్యాభివృద్ధి, సేవాభావం కలయికతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రోగ్రాం డైరెక్టర్ హెచ్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ.... క్షేత్రస్థాయి పర్యటనలతోనే అధికారుల నైపుణ్యాలు మరింతగా అభివృద్ధి చెందుతాయని ఆ దిశగా ఈ పర్యటనను తమ నైపుణ్య అభివృద్ధికి విజయవంతంగా మలుచుకోవాలని ఆయన సూచించారు. అనంతరం నల్లమల అటవీ ప్రాంతంలోని సలేశ్వరం అక్కమాంబ గృహాలను సందర్శనకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్ , గ్రూప్ –× సర్వీస్ అధికారులు 2026 (బ్యాచ్×) తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా పద్మశాలి సంఘం

## - 50 కిలోల బియ్యం,5 వేల నగదు పంపిణీ

**న్రేషనలిస్ట్ వాయిస్ కమలాపూర్ ఫిబ్రవరి 4**

కమలాపూర్ మండల కేంద్రంలోని గడ్డం ఆగయ్య నిరుపేద పద్మశాలి కుటుంబానికి కమలాపూర్ పద్మశాలి సంఘం అండగా నిలిచింది. ఇటీవల అనారోగ్యంతో నిరుపేద చేనేత కార్మికుడు ఆగయ్య మృతి చెందగా, భార్య మనమ్మ ఒంటరిగా మిగిలింది. ఆ కుటుంబాన్ని ఇవాళ పరామర్శించిన పద్మశాలి సంఘ నేతలు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి, 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు స్వర్గం రవి తరపున 5 వేల రూపాయల నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివశంకర్,సంఘ నేతలు పులికంటి రాజేందర్, మెండు రమేష్,తుమ్మ శోభన్ బాబు, బైరి సహదేవ్, కనుకుంట్ల అరవింద్,చేరాల రోహిత్, ఆడెపు శ్రీకాంత్ పాల్గొన్నారు.



# మచ్చ సురేష్ మచ్చ లేని సురేష్ ఐదో వార్డ్ కౌన్సిలర్ గా గెలిపించండి

## బి ఆర్ ఎస్ అభ్యర్థుల ను గెలిపించండి

## మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు ఫిబ్రవరి 04(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూర్ మున్సిపల్ పరిధిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటింటి ప్రచారం చేస్తూ ఐదవ వార్డు లో టిఆర్ఎస్ అభ్యర్థి మచ్చ సురేష్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఐదవ వార్డ్ ఓటర్లను కోరారు. చామురాఫ్ అధ్యక్షునిగా రెండ వ సారి గెలిచి వ్యాపారస్తులకు చేదోడు వాదోడుగా ఉన్న మచ్చ సురేష్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నాడని మచ్చ సురేష్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేసినారు. ఓటర్లు మచ్చ సురేష్ కు జై కొడుతూ సురేష్ కార్ గుర్తుకు ఓటేస్తామని అన్నారు. అభ్యర్థి సురేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి తొర్రూర్ లో ప్రజా జీవితంలో ఉన్నానని రెండుసార్లు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా ఎన్నికై చాంబర్ అభివృద్ధికి తోడ్పడ్డానని, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని ఐదో వార్డ్ అభివృద్ధి తమ ధ్యేయమని, ఐదో వార్డ్ అభివృద్ధి కొరకు ఎవరితోనైనా పోరాడతానని, ప్రజల అభివృద్ధి కోసం వార్డు అభివృద్ధి,కోసం,పాటుపడతానని ప్రజలకు వాగ్దానం చేసినారు. ఐదో వార్డు ప్రజలు ఎవరికి ఎప్పుడు ఏ కష్టం ఆపద వచ్చిన వచ్చి ప్రత్యక్షంగా కలవగలరని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మచ్చ సురేష్ ఐదో వార్డు ప్రజలతో అన్నారు. పెన్షన్లు గాని ఇల్లు లేని వారికి ఇల్లు కానీ, ఏ ఆపద వచ్చిన కలవండి, మీ సమస్యలు నా సమస్యగా పరిష్కరిస్తా.కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మైనార్టీతో గెలిపించాలని కోరారు.



# పుట్టు చీర పుట్టు పంచే కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన

## వల్లభాపూర్ సర్పంచ్ మల్లెపల్లి సుమతి మహిపాల్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04 ,నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల పరిధిలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన కోడెల నరసింహు కూతురు బాబులకు పుట్టు చీర పుట్టు పంచే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్లభాపూర్ సర్పంచ్ మల్లెపల్లి సుమతి మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సుధాకర్ గౌడ్. ఆకుల భగవంతు. సుధీర్ గౌడ్. డీలర్ తిరుపతయ్య, కేశవులు, తదితరులు పాల్గొన్నారు.



# పదిహేనవ వార్డులో జోరుగా కొనసాగుతున్న గాదాసు మంజుల రవీందర్ ప్రచారం

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-04 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పదిహేనవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాదాసు మంజుల రవి ఇంటింటా ప్రచారం జోరుగా కొనసాగుతుంది. పదిహేనవ వార్డ్ అభ్యర్థిగా గెలిపించాలని పూసాల రోడ్డు, పూసాల పదిహేను వార్డులో తిరుగుతూ పట్టణ అభివృద్ధికి, సహకరించరాలని వార్డు ప్రజలను కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులుగా పనిచేస్తూ, త్రాగునీరు డ్రైనేజీ రోడ్లు పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఓదెల దేవస్థానం చైర్మన్ మొండయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ఐల రమేష్, సత్యనారాయణ, నరసయ్య పల్లి సర్పంచ్ జూపల్లి తిరుమలరావు, సాగర్ రెడ్డి, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్ రావు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఆవుల శివకృష్ణ, నోముల శ్రీనివాస్ రెడ్డి, వేగోళం కరుణాకర్, నిట్టూరి అర్జున్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.





# వాకర్స్ సమస్యలు పరిష్కరిస్తాం!!

- కాలేజీ గ్రౌండ్ లో వాకర్స్ కోసం ప్రత్యేక ట్రాక్ నిర్మాణం
- మైదానం లో స్పెషల్ డ్రైనేజీ సిస్టం
- పురాతన భవనం పూర్తి చేసి గ్రౌండ్ ను వెడల్పు చేస్తాం
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-04 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మార్నింగ్ వాక్ కు హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాకర్స్ కోసం గ్రౌండ్ లో ట్రాక్ నిర్మాణం చేపడతామని తెలిపారు.పాత గదులను కూల్చివేసి గ్రౌండ్ వెడల్పు చేస్తామని చెప్పారు. అలాగే గ్రౌండ్ లో డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తామని వివరించారు. వ్యాయామ కోసం ప్రత్యేక జిమ్ తో పాటు ఇన్స్టుమెంట్స్ ఏర్పాటు చేస్తామని, తాను చదివిన కాలేజీని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఇది తన అదృష్టమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా హైస్కూల్ కు కొత్త భవనం నిర్మిస్తున్నట్లు వివరించారు. సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని రెండు సంవత్సరాల కాలంలో ఇరవై కోట్లతో అభివృద్ధి చేశామని, మరిన్ని అభివృద్ధి పనులకు పదిహేను కోట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. పెద్ద చెరువును ఎనిమిది కోట్ల యాభై లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి నాలుగు కోట్లతో నూతన గెస్ట్ హౌస్ భవనాన్ని నిర్మాణం చేస్తామని, కొత్త మున్సిపల్ ఆఫీస్ భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టేపల్లి క్రాసింగ్ వరకు ఏడు కోట్ల యాభై లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు రెండు వందల ఇరవై కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలు తమ పనితీరును, అభివృద్ధి పనులను చూసి ఓట్లు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐల రమేష్, కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి సుంక వేణు, గౌరవ అధ్యక్షులు అమిరి శెట్టి రాజలింగం , రాజేంద్రప్రసాద్, వాకర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..





# పార్టీల వారీగా ప్రచారాలు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 4**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ 1వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కల్లెట్ల చంద్రకళ మారయ్య బుధవారం 1వ వార్డు లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కారింగు రామ్మూర్తి,మొగుదాల దశరథ, కల్లెట్ల వేణు,దొటి శివ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారం

**జన్నారం4జనవరి (నేషనలిస్ట్ వాయిస్ )**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండ స్నేహశ్యామ్‌కు మద్దతుగా డీసీసీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇన్‌చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొని, ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పరిచయం చేస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, భవిష్యత్‌లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో 13,14 వ వార్డు ఇన్‌చార్జులు కిషన్ గౌడ్, రాము, కమల్ నాథ్ రెడ్డి, సోమశేఖర్, మహమ్మద్, మానే సంతోష్,నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు

గళమెత్తిన భువనగిరి పీఆర్టీయు టీఎస్ టీచర్లు

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 04**

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్. ఛలో ఢిల్లీ ధర్నాకు మద్దతు పలికిన ఉపాధ్యాయులు ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు కోరుతూ ఎ ఐ జాక్టో ఎ ఐ ఏఫ్టీ ఓ – పి ఆర్ టి యు ఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ తేదీన తలపెట్టిన ఛలో ఢిల్లీ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం పి ఆర్ టి యు తెలంగాణ భువనగిరి జిల్లా శాఖ పక్షాన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగింది. ఇన్ సర్వీస్ టీచర్లకు పెనుగండంగా మారిన టె ట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాకు ఉపాధ్యాయులు ముక్త కంఠంతో మద్దతు పలికి విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టిఎస్ జిల్లా అధ్యక్షుడు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్, గౌరవ అధ్యక్షుడు వీరారెడ్డి , రాష్ట్ర డైరీ ముద్రణ కమిటీ చైర్మన్ రేపాక గిరిధర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మేడి యాదయ్య, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కేతావత్ రవీందర్ నాయక్ , తుర్కపల్లి మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు భాశెట్టి విష్ణు , ఎస్ సంపత్ రెడ్డి రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహీం, ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి జెట్ట రవీందర్ జిల్లా నాయకులు మహేష్, రాములు మరియు రాష్ట్ర జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.




# దళిత సంక్షేమం బీజేపీ తోనే సాధ్యం

- ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకురాలు కస్తూరి కాంచన

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

దళిత జాతి సంక్షేమం బీజేపీ తోనే సాధ్యమవుతుందని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర నాయకురాలు కస్తూరి కాంచన పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కిసాన్ నగర్ పరిధిలోని దళిత సెగ్మెంట్ లైన 27,29,30 డివిజన్ లఅభ్యర్థులు అంబాల నవ్యశ్రీ, సోమిడి వేణు ప్రసాద్ లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 వ డివిజన్ బీజేపీ అభ్యర్థి నక్క సరిత సుభాషిణి తో కార్యాలయం లో మాట్లాడారు.బీజేపీ సారథ్యం లోని ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం ద్వారా దళిత వర్గానికి జరుగుతున్న లబ్ది ని వివరించాలని సూచించారు. రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పొందుతున్న వారిలో దళిత వర్గాలే ఎక్కువగా లబ్ది పొందుతున్నారనే విషయాన్ని ప్రచారం చేయాలని తెలిపారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా కార్పొరేషన్ మంజూరైన నిధుల గురించి తెలిపాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. స్థానిక కార్యకర్తలు, ఎన్నికల సన్నాహక కమిటీ సభ్యులు తదితరులతో ఆమె సమావేశమయ్యారు.




# భాదిత కుటుంబానికి శివగణేష్ యూత్ వారి ఆర్ధిక సహాయం

**దండేపల్లి పిబ్రవరి-4(నేషనలిస్ట్ వాయిస్)**

శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో,అకాలంగా మృతి చెందిన దుర్గం సుధాకర్ కుటుంబానికి (11000/-) పదకొండు వేల రూపాయలఆర్థిక సహాయం అందిస్తూశివ గణేష్ యూత్ ముందుండి బాధ్యత తీసుకోవడం నిజంగా అభినందనీయం.ఇది కేవలం ఒక అమౌంట్ కాదుఒక కుటుంబానికి ఇచ్చిన ధైర్యం,ఒక స్నేహానికి ఇచ్చిన గౌరవం,మానవత్వానికి ఇచ్చిన అర్థం.వారి పిల్లలకి చదువులో కూడా ఇక ముందు అండగా ఉంటామని శివ గణేష్ యూత్ సభ్యులు చెప్పడం జరిగింది.కష్టకాలంలో అండగా నిలబడటమే నిజమైన స్నేహం. శివ గణేష్ యూత్ చూపించిన ఈ సేవా భావం యువతకు ఆదర్శంగా నిలుస్తుంది.



# బీసీ స్వతంత్ర అభ్యర్థులను గెలిపించుకోవాలి - దొగ్గలి శ్రీధర్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నికార్స్ అయినా కేడర్ కు బీసీలకు మొండి చెయ్యి చూపించారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు. ఈరోజు భాగ్యనగర్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ నికార్స్ అయిన కేడర్ కు మొండి చేయ్యి , అంగ బలం అర్థ బలానికే పార్టీల రెడ్ కార్పెట్ రాజకీయం రంగు మారింది. ప్రజాస్వామ్యం పైసా సౌమ్యంగా రూపాంతరం చెందింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నగారా మోగంగానే గల్లీలో రాజకీయ చదరంగం మొదలైంది . సిట్టింగ్ ఉన్న కార్పోరేటర్ లను మరచి నిన్న మొన్న వచ్చి పార్టీలో జాయిన్ అయిన వారికి పట్టం కట్టడం భావ్యమా.. కానీ ఈ ఆటలో గెలుపు గుర్రాలుగా భావిస్తున్న వారు ప్రజా సేవకులు కాదు కేవలం ధనవంతుల ఏళ్ల తరబడి పార్టీ జెండాను గుండెలకు హత్తుకొని ప్రత్యర్థుల దాడుల ఎదుర్కొని కేసుల పాలైన సామాన్య కార్యకర్తల కు ఈ ఎన్నికల్లో చుక్కెదురైంది ప్రధాన పార్టీల అన్ని సిద్ధాంతాలను అటుకెక్కించింది. అయినా పట్టువిడవ కుండ అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేస్తున్నారు.. ఈ అభ్యర్థులను ధన బలంతో కాకుండా గెలుపే ధీమతో ఉన్న అభ్యర్థులను కరీంనగర్ ప్రజలు గెలుపే తీర్పుగా ఓటు రూపంలో గెలిపించి ప్రధాన పార్టీలకు బుద్ధి చెప్పాలని స్వతంత్ర అభ్యర్థులకు పట్టం కట్టి రాజకీయ చరిత్రలోనే లిఖితపూర్వక అధ్యాయం కావాలని వారు పిలుపునిచ్చారు..

# ప్రచారంలో దూసుకుపోతున్న డాక్టర్ కోడి శ్రీనివాస్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 4**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీనివాసులు బుధవారం ప్రచారంలో ముందుకు సాగారు.చేయి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగన్వాడి బిల్డింగ్ కు శంకుస్థాపన

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 4**

నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం కొట్టాల గ్రామపంచాయితీ లో అంగన్వాడి బిల్డింగ్ కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి ఆర్ ఏ ఈ హరీష్, ఎంపీఓ రవికుమార్, అంగన్వాడి సూపర్వైజర్ వైష్ణవి, పంచాయతీ కార్యదర్శి సయ్యద్,అంగన్వాడి టీచర్ కల్లెట్ల.రజిత,సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్, ఉపసర్పంచ్ జనగాం నరసమ్మ,వార్డు మెంబర్ బుర్ర రమణమ్మ,మేతరి సైదులు, గంట సంతోష,ప్రవీణ్ సాగర్, మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్ సాగర్,మాజీ వార్డు మెంబర్,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# గుళ్ళ పూడి గ్రామాన్ని విజిట్ చేసిన జాయింట్ కలెక్టర్

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

జాయింట్ కలెక్టర్ ఇలాకియా మరియు ఆర్డీవో కే మాధురి బుధవారం నాడు మండలంలోని గొల్లపూడి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వి రాజకుమారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీరభద్రరావు, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# విజయవంతంగా మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

**చిట్యాల ఫిబ్రవరి 4 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలంలో విజయవంతంగా మండల స్థాయి సీఎం కప్ క్రీడలు నిర్వహించామని ఎంపీడీవో జయశ్రీ తెలిపారు సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి హాజరయ్యారు సీఎం కప్ క్రీడల కన్వీనర్ కోడెపాక రఘుపతి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయని చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్లు కర్రు ప్రతాప్ రెడ్డి నక్క భాస్కర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఎంపీఓ రామకృష్ణ ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి బండి ప్రసాద్ నూకల లింగయ్య గాజర్ల శ్రీనివాస్ తెడ్డు స్వరూప రాణి చిట్టి భాస్కర్ వెన్నెల శారద ఉమ అశోక్ సంగా రఘుపతి తదితరులు పాల్గొన్నారు మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి క్రీడలకు పంపిస్తామని నిర్వాహకులు తెలిపారు



# సైకత శిల్ప ప్రతిష్టారాధనకు జగిత్యాల ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఆహ్వాన పత్రికను అందించిన నిర్వాహకులు ఉమారాణి**

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 04:(నేషనలిస్ట్ వాయిస్.**

కలియుగ వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాల్సిందిగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. ఎం. సంజయ్ కుమార్ ను నిర్వాహకులు ఉమారాణి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 5 నుండి మార్చి 5 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో ని ఎగ్జిభిషన్ గ్రౌండ్ లో నెలకొల్పే సైకత ఇసుక శిల్ప ఆరాధన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు వేముల ఉమారాణి తెలిపారు.

కార్యక్రమ ప్రధాన ఆర్గనైజర్ వేముల ఉమారాణి బుధవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి 3డి సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రిక ను అందజేశారు. అలాగే ప్రముఖ వ్యాపారావేత్త, బీజేపీ నాయకులు కొండా లక్ష్మణ్ ఇంటికి వెళ్లిన ఉమారాణి, కొండా రమాదేవి లకు ఆహ్వానపత్రిక అందించి ప్రతిష్టారాధనకు రావాలని కోరారు.



# బిజెపికి షాక్ హస్తం గూటికి సత్యం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 4**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని బిజెపి పార్టీకి చెందిన పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి బుధవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో హైదరాబాదులో ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాల జనార్దన్ రెడ్డి,మొగుదాల దశరథ, కోయిగూర శంకర్,మొగుదాల శేఖర్,ప్రశాంత్,మొగుదాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# 57వ డివిజన్ లో సిపిఐ ఎన్నికల కార్యాలయం ప్రారంభించిన కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు

**కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని లతశ్రీ కసిరెడ్డిని గెలిపించి డివిజన్ అభివృద్ధికి తోడ్పాటు అందించండి వెలిచాలి.**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

57వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని లతశ్రీ కసిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం 57 వ డివిజన్ లో సిపిఐ అభ్యర్థిని ఏర్పాటు ఎన్నికల కార్యాలయాన్ని రాజేందర్ రావు ప్రారంభించారు. ఎన్నికల ప్రచారాన్ని ఎల్. ఐ.సి.కార్యాలయం చౌరస్తా లో ప్రారంభించి దోభివాడ,గణేష్ నగర్ ప్రాంతాలలో ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు వల్లనే నగరం అభివృద్ధి చెందుతుందని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రుల సహకారంతో కరీంనగర్ అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. 57వ డివిజన్ ను పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి కేటాయించామని కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని గెలిపించే బాధ్యత కాంగ్రెస్,సిపిఐ శ్రేణులపై ఉందని అన్నారు. డివిజన్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండే లతశ్రీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాజేందర్ రావు డివిజన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,అభ్యర్థిని లతశ్రీ కసిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,న్యాలపట్ల రాజు,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి పైడిపెల్లి రాజు,జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,మచ్చ రమేష్,నాయకులు గామినేని సత్యం,కూన రవి,సునావత్ శ్రీనివాస్,అంబరీష్ అంబ్రీష్ విష్ణు,వినయ్ తదితరులు పాల్గొన్నారు



# డ్వాక్రా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ బిక్య నాయక్

**గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తా**

**శంషాబాద్. ఫిబ్రవరి 5. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ మండలంలోని పెద్దతుప్ర తండ గ్రామపంచాయతిలో నూతనంగా నిర్మించనున్న డ్వాక్రా భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ముడవత్ బిక్యా నాయక్ బుధవారం శంకుస్తాపన చేశారు. డ్వాక్రా మహిళలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సొంత డోక్రా భవనం నిర్మాణం కోసం భూమి పూజ చేయడం ఎంతో సంతోషంగా ఉన్నదని ఆయన తెలిపారు. డ్వాక్రా మహిళలు ఇకపై మరింత పట్టుదలతో కలిసిమెలిసి తమ కార్యక్రమాలను ఈ భవనంలో నిర్మించుకోవచ్చు అని సూచించారు. మహిళల అభివృద్ధి కోసం గ్రామంలో పూర్తి సహకారం అందిస్తానని ఆయన వివరించారు. గ్రూపులలో లేని మహిళలు కూడా వెంటనే డ్వాక్రా గ్రూపులలో చేరి ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని బిక్యా నాయక్ సూచించారు . కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముఢవత్ బిక్యా నాయక్ ఉపసర్పంచ్ గోవింద్. గ్రామ కార్యదర్శి సమత. వార్డు సభ్యులు రాము, మౌనిక భాస్కర్, రవి, రమేష్, శైలజ రాందాస్, మాజీ సర్పంచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# 3వ వార్డులో కాంగ్రెస్ జోరు గుగులోత్ రవి భారీ ర్యాలీ

**రామాయంపేట,ఫిబ్రవరి 4: (నేషనలిస్ట్ వాయిస్ ):**

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి ఆధ్వర్యంలో, గజవాడ నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి గుగులోత్ రవి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, మద్దతుదారులతో కలిసి వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డు సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని రవి ఈ సందర్భంగా పేర్కొన్నారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ప్రజా రంజక పథకాలను వివరిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



# పూలే, అంబేద్కర్, సేవారత్న అవార్డుల దరఖాస్తు లకు ఆహ్వానం

**- బహుజన సాహిత్య అకాడమీ స్టేట్ కమిటీ మెంబెర్ - గద్దల నాగేశ్వరరావు**

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 04, (నేషనలిస్ట్ వాయిస్):**



అత్యంత ప్రతిష్టత్మాకమైన మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి. ఆర్. అంబేద్కర్, ఎ. పి. జె. అబ్దుల్ కలాం,సేవా రత్న,సాహిత్య రత్న,ఉత్తమ సర్పంచ్, విద్యారత్న,ఉమెన్ లీడర్ షిప్ అవార్డుల స్వీకరణకు గాను... బహుజన సాహిత్య అకాడమి (దీూూ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ వారు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు..ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్టం తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమి 18 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను అందజేస్తారు.. 2026, మార్చి 15 వ తేదీన తిరుపతి లో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ కు సౌత్ ఇండియాలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరవుతారని తెలియజేసారు.ఒకరోజు పాటు నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ లో మార్నింగ్ సెషన్ లో సౌత్ ఇండియాలో ఎస్.సి, ఎస్. టి, బి. సి అండ్ మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తారు.ఆఫ్టర్ నూన్ సెషన్ లో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడును.ఈ అవార్డులకు ఎస్. సి, ఎస్. టి, బి. సి మరియు మైనారిటీలతో పాటుగా పూలే, అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేసే అగ్రకులాల వారు కూడా ధరఖాస్తు చేయవచ్చును,అదే విధంగా ప్రజా ఉద్యమ కారులు,సంఘ సేవకులు, కవులు,రచయితలు, స్వచ్ఛంద సంస్థల వారు ఈ ధరఖాస్తు కు అర్హులు అవుతారు.ఈ బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ,అవార్డ్స్ సెలక్షన్ స్టేట్ కమిటీ మెంబెర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ గద్దల నాగేశ్వరరావు బాధ్యత నిర్వహిస్తున్నారు.పై అవార్డులకు దరఖాస్తు చేయదలిచిన వారు ఈ ఈ చిరునామా కు సంప్రదించగలరు.. గద్దల నాగేశ్వరరావు, బహుజన సాహిత్య అకాడమి స్టేట్ కమిటీ మెంబెర్, అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుర్సం నవీన్ కు ఘన సన్మానం

**కష్టాల కడలిలో కూడా లక్ష్యాన్ని చేరాడు**

**మారుమూల నుండి జాతీయ స్థాయికి**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య**

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 04, (నేషనలిస్ట్ వాయిస్):**

అశ్వాపురం మండలంలో మారుమూల గ్రామమైన మామిళ్ళవాయి గ్రామ నుండి క్రీడా పోటీలో జాతీయ స్థాయి(రెజ్లింగ్) కి చేరటం మన మండలానికి గర్వకారణం , ఎన్నో కష్టాలను ఎదుర్కొని బీదరికాన్ని అనుభవించి ,ఎంతో కఠోర శిక్షణ తో ఈ స్థాయికి చేరుకున్న నవీన్ పలువురి క్రీడాకారులకు ఆదర్శం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన సొంత గ్రామంలో ఆయన స్వగృహం లో మండల కాంగ్రెస్ పార్టీ తరుపున క్రీడాకారుడికి శాలువా తో సత్కరించి సన్మానం చేసి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మచ్చ నరసింహారావు,ఎట్టి నరేష్,సబ్కా పిచ్చయ్య,కుంజ జాను,ఉప సర్పంచ్ హర్ష నాయక్, తూము పెద్ద రాఘవులు, బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ,చెంచాల రాము, పద్దం నరసింహారావు,అంకుశ వాలి,శశికాంత్, తెల్లం నాగరాజు,కొంద్రు నాగేశ్వరావు,ఇరుప వెంకటేశ్వర్లు,తెల్లం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 04**

ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ శ్రీ వి లచ్చి రెడ్డి గారి జన్మదినం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ తరపున కేక్ కట్ చేసి, అనంతరం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు తెల్చూరి శ్రీశైలం రాష్ట్ర కోశాధికారి గుర్రాల బాలకృష్ణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దాసరి వీరన్న మరియు జిల్లా నాయకులు పసుల రమేష్, రాజా రంగారావు, మాధవరెడ్డి చక్రపాణి గజం సత్తయ్య సురేష్ ప్రకాష్, మల్లేష్, శ్యామలత, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు కోసం ఎస్సీ విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణలు వెంటనే జారీ చేయాలి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా**

జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10వ తరగతి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్స్ అందించేందుకు అవసరమైన కుల, ధృవీకరణ పత్రాల నమోదు విషయంలో ప్రభుత్వ, ప్రైవేటల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమా వేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఈఓ విజయ కుమారి, ఎల్డిఎం శివ ప్రసాద్ లతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు కోసం ఎస్సీ విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణలు వెంటనే జారీ చేయాలని తహాసీల్దార్లను ఆదేశించారు. ఈ ప్రక్రియలో నమోదు నుండి జారీ వరకు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద వహించి, అదే విధంగా సంబంధిత తహాసీల్దార్లతో సంప్రదించి ధృవపత్రాల జారీలో జాప్యం జరుగకుండా చూడాలని తెలిపారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్, పోస్టల్ అకౌంట్ తెరిపించడంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ముందుగా జాప్యంలేకుండా స్థానిక విద్యార్థుల కుల, ఆదాయ ధృవీకరణలు పెండింగ్ లో లేకుండా చూడాలని అదేశించారు. పోస్టాఫీస్ లో 10 సంవత్సరాలు నిండిన విద్యార్థుల పేరు మీద వంద రూపాలయలతో అకౌంట్ ఓపెన్ చేసి స్కాలర్ షిప్ కొరకు అకౌంట్ వివరాలు అనుసంధానం చేయాలని, ఈ అకౌంట్ తెరవడానికి ఆధార్, ఫోన్ నంబరు ఉంటే చాలని వివరించారు.

జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ



ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10 వతరగతి విద్యార్థులు అర్హులు మరియు కుటుంబ ఆదాయంరూ. 2.5 లక్షల లోపు ఉండాలాన్నారు. ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణలతో పాటు బోనఫైడ్, పాస్ పోర్టు సైజ్ ఫోటో బ్యాంక్ అకౌంట్/ పోస్టల్



అకౌంట్ కలిగి ఉన్న విద్యార్థులుఈ పాస్ వెబ్ సైట్ https:/ /www. tgepass. cgg.gov.in నందు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల సందే హాలకు అదనపు కలెక్టర్ సలహాలు, సూచనలు అందించారు.

# ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ముత్యాలరావు

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 4, (నేషనలిస్ట్ వాయిస్) :**



మండల ఎంపీడీవో గా జి ముత్యాలరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న ఎంపీడీవో మున్సిపల్ ఎన్నికల విధుల నిర్వహణపై వెళ్లడంతో ఇంచార్జ్ ఎంపీడీవో గా జిల్లా పరిషత్ ఉన్నత అధికారులు ఆయనను నియమించారు. ఈ సందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ పంచాయతీ ఉన్నతాధికారు లు తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని మండల అభివృద్ధికి శక్తి వంచన మేర కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# నర్సరీని సందర్శించిన ఊరుకొండ ఎంపీడీవో కృష్ణయ్య

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04 ,నేషనలిస్ట్ వాయిస్**

ఊరుకొండ మండల పరిధిలోని రాచాలపల్లి నర్సరీని ఎంపీడీవో కృష్ణయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. మొక్కల సంరక్షణ గురించి వన సేవక్ కు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్, ఉప సర్పంచ్ వెంకట్ స్వామి గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఇందిర,ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు, నాయకులు సతీష్, రమేష్, హుస్సేన్, అనిల్, రాములు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ వద్ద రైతు సదస్సు

## తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04 ,నేషనలిస్ట్ వాయిస్**



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలోని రైతులకు నమస్కారం, గురువారం ఉదయం మన గ్రామంలో 10:30 గంటలకు గ్రామ పంచాయతీ వద్ద రైతు సదస్సు నిర్వహించబడును . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉష , కెవికె కీటకాల శాస్త్రవేత్త హిమబిందు, వ్యవసాయ సంచాలకులు శోభారాణి, వ్యవసాయ అధికారిని రేణుకా చక్రవర్తిని తదితరులు పాల్గొంటారు. కావున రైతు సోదరులు సోదరీమణులు అందరూ శాస్త్రవేత్తలు చెప్పే విషయాలను విన వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# చిన్నంబావి మండల జడ్పీటిసి రేసులో కొప్పునూరు గ్రామ వాసి

## జడ్పీటిసి అభ్యర్థి తగరం కురుమయ్య (కాన్షిరాం)

**చిన్నంబావి మండలం న్రేషనలిస్ట్ వాయిస్**



చిన్నంబావి మండల కేంద్రంలోని చిన్నంబావి మండల జడ్పీటిసి అభ్యర్థి పోటీలో ఉంటున్న తగరం కురుమయ్య కాన్సిరాం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ విలేకర్ల సమావేశంలో జడ్పీటిసి అభ్యర్థి తగరం కురుమయ్య మాట్లాడుతూ జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికల్లో చిన్నంబావి మండలం నుండి జడ్పీటిసి అభ్యర్థిగా పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నట్టు ఈ సమావేశంలో తెలియజేయడం జరిగింది. అధిష్టానం ఆదేశిస్తే చిన్నంబావి మండల జడ్పీటిసి అభ్యర్థిగా ఉంటూ అత్యధిక మెజార్టీతో గెలిచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా సమావేశంలో తెలియజేస్తారు. చిన్నంబాయి మండలంలోని గత 25 సంవత్సరాల నుంచి వివిధ గ్రామాల ప్రజలకు ఎంతో సుపరిచితుని, పరిచయం ఉన్న వ్యక్తిని, అని ఈ సందర్భంగా తెలియజేశారు. చిన్నంబావి మండల పరిధిలోని కొన్ని గ్రామాల లో ఉన్న స్నేహితుల తో ఆలోచన చేసి వారందరి నిర్ణయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఈ సమావేశంలో తెలియజేయడం జరిగింది. రాబోయే జెడ్పీటిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్ని గ్రామాల ప్రజలు నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్ని గ్రామాల ప్రజలను ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ దరఖాస్తుకు ఈ నెల 22 వరకు అవకాశం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04 ,నేషనలిస్ట్ వాయిస్**

ఎస్సీ స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్ జిల్లా బ్రాంచ్ లో 5 నెలల ఫౌండేషన్ కోర్సు (గ్రూప్-1,2,3 మరియు 4) తో పాటుగా బ్యాంకింగ్, ==దీ మరియు ాాజ పోటీ పరీక్షల కోచింగ్ కు గాను దరఖాస్తు గడువును ఈ నెల 22 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీ ఉమాపతి మరియు స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో గల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ అభ్యర్థులు దీనికి అర్హులని తెలిపారు. అభ్యర్థులు "ంర్బఎఎఎఅతీఎశ్రీవ.ఎశీ.ఱఅ" వెబ్సైటు నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు మార్చి 1 న, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. శిక్షణ కు ఎంపికైన వారికి 5 నెలలు ఉచిత శిక్షణ తో పాటుగా, హాస్టల్ వసతి. భోజన వసతి, స్టడీ మెటీరీయల్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు tsstudycircle.co.in నందు నోటిఫికేషన్ చూడగలరని, ఇతర వివరాలకు 8977340006 నెంబరు ను సంప్రదించాలని తెలిపారు.



# ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి-04 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండల, మున్సిపాలిటీ స్థాయిలో రెండు రోజులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో అనేక మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ క్రీడా పోటీలను పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్ పరిశీలించి, క్రీడాకారులను పరిచయం చేసుకుని వారి ప్రదర్శనపై సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని ఆయన తెలిపారు. ముగింపు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ రాజయ్య, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ ప్రాంతాల యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పోటీల ద్వారా యువతను క్రీడల వైపు ప్రోత్సహించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ ,సంధ్య, శ్రీ వాణి, వెంకటేష్, ఆసియా బేగం, సత్యం, సతీష్, సంపత్, మధుకర్,విద్యార్థులు పాల్గొన్నారు..





# తొర్రూర్ మున్సిపాలిటీ 14వ వార్డులో ఇంటింటి ప్రచారం

## ప్రచారాన్ని పరుగు లెత్తిస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు ఫిబ్రవరి 04(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సోమ రజిని రాజశేఖర్ గారి గెలుపు కోసం,పాలకుర్తి,శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు..ఇంటింటి ప్రచారం అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సోమ రజిని రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజల మధ్య నిత్యం అందుబాటులో ఉంటున్న నాయకుడని తెలిపారు. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమిపాలైనప్పటికీ ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం తగ్గలేదని పేర్కొన్నారు. ఈసారి 14వ వార్డులో సోమ రజిని రాజశేఖర్ ని అత్యధిక మెజారిటీతో,గెలిపించి,ఆశీర్వదించాలని ఓటర్లను వారు కోరారు.సోమ రజిని రాజశేఖర్ 14వ వార్డు అభ్యర్థిగా గెలుపొందితే, వార్డులో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం అవసరమైన అన్ని,విధాల,సహాయ,సహకారాలను ఎమ్మెల్యేగా తాను పూర్తిగా అందిస్తానని యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, 14వ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యువజన విభాగం నాయకులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేసి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని,గెలిపించుకుని, పట్టణాభివృద్ధికిబాటలు,వేయాలని,నాయకులు కోరినారు.





# క్రికెట్ పోటిల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు - చెరుకుపల్లి నరేందర్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 4.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ముఖ్యఅతిథిగా ఇల్లెందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ ప్రవీణ్ నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ తో కలిసి మండల అధ్యక్షుడు మంద నాగరాజు క్రీడాకారులతో కలిసి టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇల్లెందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహబావం పెంపొందుతుందన్నారు. సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడి గెలుపొటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు.



# ఆదివాసీ పర్ధన్ పోరోహిత్ సంఘం సమావేశం

- 22న హిరాసుక్క జయంతి ఉత్సాహం ఘనంగా నిర్వహించాలి

- జిల్లా అధ్యక్షులు పెందోర్ తిరుపతి

**దండేపల్లి పిబ్రవరి-04(నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లా పర్ధన్ పోరోహిత్ సంగ్ సేవాసమితి అత్యవసర సమావేశం జిల్లా కేంద్రం గద్దేరగాడి లో జిల్లా అధ్యక్షులు పెందోర్ తిరుపతి అధ్యక్షులు నిర్వహించారు ఈ సందర్బంగా తిరుపతి మాట్లాడుతూ ఆదివాసీ పర్ధన్ పోరోహిత్ ఆరాధ్యదైవం సద్ గురు శ్రీశ్రీశ్రీ హిరాసుక్క మహారాజ్ జయంతి ఉత్సాహం ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించాలని కోరుతూ కమిటీ ఆధ్వర్యంలో పిబ్రవరి:22-02-2026 ఆదివారం నాడు జరుగు ఈకార్యక్రమనికి జిల్లా లోని పర్ధన్ సమాజ్ వారు అందరూ సమయపాలన పాటించి మీ సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం కోశాధికారి కొడప కృష్ణకుమార్ విలాస్ వెంకటేష్ తుకారాం మరియు పర్ధన్ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు



# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమము

**మల్కాజిగిరి నేషనలిస్ట్ వాయిస్**

కమిషనర్ జిహెచ్ఎంసి ఆదేశానుసారము ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం లో భాగంగా మల్కాజ్గిరి సర్కిల్ లోని లాలాపేట్ ఫ్లైఓవర్ , విష్ణుపురి కాలనీ రైల్వే అండర్ బ్రిడ్జ్ మరియు తాళ్లబస్తి రైల్వే అండర్ బ్రిడ్జి పరిసర ప్రాంతాలను శుభ్రపరచడం జరిగినది. కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా మాట్లాడుతూ లాలాపేట్ ఫ్లైఓవర్ పైన ప్లాస్టిక్ కవర్లలో చెత్త తెచ్చి అతివేగంగా వెళుతూ పిసిరి వేయిచున్నారు అని అలా చేయటం వల్ల పాద చారులకు ఇతర వాహనదారులపై పడి ప్రమాదాలు కూడా సంభవించుచున్నాయని అపరిశుభ్రంగా అసౌకర్యం గా ఉంటుందని, అట్టివారికి భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించినారు, గతంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి ఫ్లైఓవర్ పై అనేకసార్లు ప్రమాదాలు కూడా జరిగాయని ప్రజలు దయచేసి ఫ్లైఓవర్ పైన చెత్తలు విసిరివేయడం మానాలని తెలిపినారు, ప్రతి ఇంటికి జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కు తమ ఇంటిలోని చెత్తను అందించి ప్రతి నెల 100 రూపాయలు ఇచ్చినట్లయితే మన నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చుదుకోవచ్చని తద్వారా అంటువ్యాధుల ప్రబలకుండా ఉంటాయని అందం అందమైన నగరంగా కూడా ఉంటుందని తెలిపినారు. బహిరంగ చెత్త ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంత కాలనీవాసులకు అవగాహన కల్పించటం మైకుల ద్వారా నిఘా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం తదితర కార్యక్రమాలు చేపట్టుచున్నట్టు తెలిపినారు రోడ్ల పైన చెత్త మరియు భవన నిర్మాణ వ్యర్థాల వేసిన వారికి భారీ జరిమానాలు విధించుచున్నట్లు గత 2 రోజుల పాటు సుమారు 20వేల వరకు జరిమానాలను విధించినట్లు తెలిపినారు, రోడ్లపై చెత్త వేసి వారికి మరియు భవన వ్యర్థాలు వేసిన వారికి జరిమానాలు విధిస్తూనే ఉంటామని తెలిపినారు. కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, మహేశ్వర్ కార్యనిర్వాహక ఇంజనీరు మౌనిక అసిస్టెంట్, ఇంజనీరు( ఘన & వ్యర్థ) మరియు శ్రీనివాస్ సూపర్వైజర్ యాదగిరి జవాన్, బుడంపల్లి గిరి,వసంత అలీ నవాజ్ చిట్టిబాబు ప్రభాకర్ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఏ తదితరులు పాల్గొని శానిటేషన్ ప్రత్యేక కార్యక్రమాన్ని పర్యవేక్షించినారు.




# మున్సిపల్‌లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణ అభివృద్ధి వేగవంతం

**పెద్దపల్లి జిల్లా। ఫిబ్రవరి 4। నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని తిరిగి గాడిలో పెట్టి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోందని అన్నారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో పట్టణాలు, పల్లెల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.ఎన్నికలు వస్తే అడ్డగోలుగా మాటలు చెప్పే పార్టీ బీఆర్ఎస్ అని, అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెద్దపల్లి జిల్లాకు తగిన నిధులు కేటాయించలేదని అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఐటీ పార్కును మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అరకొరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులకు అందించామని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం సమానంగా స్వీకరించాలి

- మంచాల సీఐ మధు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.
- ఆరుట్లలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం.

**ఇబ్రహీంపట్నం, 04 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు వాటిని సమానంగా స్వీకరించాలని మంచాల సీఐ మధు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాల్ స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం నాడు ముగియగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్రీడాపోటీల నిర్వహణ వల్ల గ్రామీణ ప్రాంత క్రీడాకారుల నైపుణ్యత బైటికి వస్తుందని క్రీడల వల్ల మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు యువతలో స్నేహాభావం సోదర భావం పెరుగుతుందని అన్నారు. ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు బుడిగల పరమేష్ చీమర్ల గణేష్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి 20000+షీల్డు శ్రీరామ్ క్రికెట్ క్లబ్ గెలుపొందగా దానిని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జయంత్ గౌడ్ స్పాన్సర్ చేశారు. రెండవ బహుమతి 15000+షీల్డు చండీశ్వర్ యూత్ గెలుపొందగా ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నూకం బాలరాజు స్పాన్సర్ చేశారు. మూడవ బహుమతి 10000+షీల్డు మహారాజ్ యూత్ గెలుపొందగా దానిని ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్పాన్సర్ చేశారు. నాలుగో బహుమతి 5000+షీల్డు చాంపియన్ టీమ్ గెలుపొందగా దానిని యూత్ కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి చీమర్ల గణేష్ స్పాన్సర్ చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ 2222+షీల్డు గా ఛాంపియన్ టీమ్ ప్లేయర్ బూర పవన్ ఎంపికవగా దానిని యూత్ కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు ఆమంచ జగన్ స్పాన్సర్ చేశారు. గ్రౌండ్ మెయింటనెన్స్ కు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, టెక్నీకల్ టీమ్ కు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ రావుల నాగరాజు, డీజే+టెంట్ హౌజ్ లకు ఆరుట్ల వార్డు మెంబర్ ఎండి ఇమ్రాన్, స్పాన్సర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మంచాల ఎస్సై వంశీ, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, ముచ్చర్ల వెంకటేష్, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, అంతటి రాజు గౌడ్, వార్డు మెంబర్ అనంగల్ల జగన్నాథం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, చెరుకు నర్సింహా, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, కోరె బాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం, ఉపాధ్యక్షులు రావుల మహేష్, జోగు జగన్, చెనమోని శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు దాసరమోని అశోక్, ఆర్ల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్పరి కుమార్, పొలామోని అనిల్ రాజు, చిందం ఐలయ్య, నూకం మల్లేష్, తలారి కృష్ణ, పాండాల శ్రీనివాస్, బత్తుల రాజు, జిలమోని శ్రీనివాస్, ఆడెపు మధు, నూకం రాయుడు, పంబాల కిషోర్, పంబాల శివ, గొరిగే కృష్ణ, రావుల వంశీ, ఎండి అశ్రఫ్, చిందం శ్రీకాంత్, కావలి దర్శన్, అంతటి కృష్ణ, బొద్రమోని సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.




# కొత్తపేట యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 4.**

కొత్తపేట యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నికున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బయ్యారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మండా నాగరాజు పాల్గొని గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షులుగా వడ్డే ఉదయ్ నియమించారు. ఉపాధ్యక్షులుగా పెనుగొండ నరేష్, గుగులోత్ మహేష్,దారం సాంబశివరావు, కార్యదర్శిలు పుల్లూరి ప్రశాంత్,పరిటాల సురేష్,నీలం మురళి ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంధంపల్లి కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్,పార్టీ సీనియర్ గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి, వార్డు సభ్యులు చల్లా సురేష్,పసుపులేటి సతీష్,స్రవంతి,తిప్పారపు మదన్, నాగమ్మ,పుల్లూరి బాలరాజు, చెన్నబోయిన వెంకన్న,బోడ సాయి తదితరులు పాల్గొన్నారు.



# నందివనపర్తి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ఇబ్రహీంపట్నం, 04 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, నంది వనపర్తి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని లైఫ్ స్టార్ హాస్పిటల్ (మాల్) ఎండి. పి. వినోద్, నేతృత్వంలోని వైద్య బృందం హాజరై గ్రామస్థులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు మందులను ఉచితంగా అందజేశారు. లైఫ్ స్టార్ హాస్పిటల్ ఎండి. పి. వినోద్ మాట్లాడుతూ. నంద వనపర్తి గ్రామంలో మా హాస్పిటల్ ద్వారా ఉచిత మెగా క్యాంపు ఏర్పాటు చేయడం మాకు చాలా ఆనందంగా ఉందని అలాగే ఈ కార్యక్రమానికి మాకు సహకరించిన నంది వనపర్తి గ్రామ అంబేద్కర్ యూత్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే అంబేద్కర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ. గ్రామంలోని పేద, మధ్యతరగతి ప్రజలు, వృద్ధులు, మహిళలు, చిన్నారులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవే లక్ష్యంగా ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలను నంది వనపర్తి గ్రామంలో భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తామని అంబేద్కర్ యూత్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించడంతో పాటు అంబేద్కర్ యూత్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్. రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య , అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొంగరి యాదగిరి , యూత్ ప్రధాన కార్యదర్శి యంజాల అంజయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే గ్రామ పాలకవర్గం తరపున ఉప సర్పంచ్ జెనిగే శ్రీశైలం, వార్డు మెంబర్లు, అలాగే అంబేద్కర్ యూత్ సీనియర్లు, సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.




# గుర్రం కళ్యాణ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటు

- బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి.

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 4.**

బయ్యారం మండలం కొత్తపేట సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు గుర్రం అన్నపూర్ణ కుమారుడు గుర్రం కళ్యాణ్ అనారోగ్యంతో ఈ మధ్యకాలంలో మృతి చెందాడు.బుధవారం గంధంపల్లి గ్రామంలో కళ్యాణ్ దశ దిన కర్మల సందర్భంగా బయ్యారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో వెనిగళ్ల ప్రజా కళ్యాణ మండపంలో గుర్రం అన్నపూర్ణ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కర్మలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ప్రతి ఒక్కరికి మృతుడి జ్ఞాపకార్థం జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అన్నపూర్ణ,శ్రీనివాస్, కూతురు కల్పన మృతుని ఫోటో వద్ద అశ్రునివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు వెంకట్రావు,ఇంద్రారెడ్డి,ఇతర నాయకులు తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# గడప గడపకు ప్రచారం లో పద్మ అబ్బయ్య గౌడ్

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-04 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్నాలుగవ వార్డు లో పద్మ అబ్బయ్య గౌడ్ గడప గడపకి ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల కారణంగా పద్నాలుగవ వార్డు అభివృద్ధి కాలేదు. రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని నాయకులు మనకి అవసరమా అని ప్రశ్నించారు. అలాగే మన ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు, రెండు వందల యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం ఇలా ప్రజలకు నచ్చే పథకాలతో వస్తున్నామని, పూసాల ప్రజలకు ఎలాంటి సమయంలోనైనా అందుబాటులో ఉండే వాడిని పూసాల స్మశాన వాటిక కు వెళ్లే దారిలో స్తంభాలు విద్యుత్ లైట్లు కరెంట్ మీటర్ పెట్టించడం జరిగిందన్నారు.అలాగే పద్నాలుగవ వార్డులో కరెంట్ సరఫరా సరిగ్గా లేదని కరెంట్ బుడ్డిలు పెట్టించి స్తంభాలు వేయించడం జరిగింది. అలాగే ప్రతి వార్డుకు సిసి రోడ్డులు డ్రైనేజీలు వీధి దీపాలతో వార్డులను అభివృద్ధి పథంలో నడిపించి అర్హులకు ఇందిరమ్మ ఇళు పింఛన్లు అన్ని రకాల సమస్యలను నెరవేరుస్తాం అని పద్మ అబ్బయ్య గౌడ్ తెలిపారు..





# రైతులకి వ్యవసాయమే జీవనాధారం

## - ప్రజలకు పథకాల మీద అవగహన అవసరం

## - చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04 ,నేషనలిస్ట్ వాయిస్**

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం తిప్రేస్పల్లి గ్రామము ఉట్కూర్ మండలం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్ , అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. సురేష్ గారు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులకు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ విధానాల గురించి వివరించారు, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. ఇది మన ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిది. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. పర్యావరణన్నీ కాపాడుతూ - సురక్షితమైన భవిష్యత్తును నిర్మించలి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందావోచ్చు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి, బాలకార్మిక వ్యవస్థ రూపుమాపాలి, 18 సంవత్సరాలు కాకముందే పెళ్లిళ్లు చేయరాదు. బాల్యవివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి. అలాగే పర్యావరణన్నీ కాపాడుతూ - సురక్షితమైన భవిష్యత్తును నిర్మించలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి (పంచాయతి సెక్రటరీ), ప్రశాంతి ఏ ఈ ఓ , సర్పంచ్ నర్సిములు, పారా లీగల్ వాలంటరీస్





మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు నూతన యూరియా యాప్ పై అవగాహన

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 4.**

బయ్యారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాలైన సాంబతండా, మిర్యాలపెం, లక్ష్మీపురం,కంబాలపల్లి,పంది పంపుల గ్రామాలలో విస్తృతంగా రైతులు, గ్రామీణ యువతకు,మహిళలకు నూతన యూరియా యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూరియా బుకింగ్ ప్రక్రియ,యాప్ ఉపయోగ విధానం,నమోదు ప్రక్రియ తదితర అంశాలను ప్రదర్శిస్తూ శిక్షణ ఇచ్చారు.లక్ష్మీపురం విక్రయ కేంద్రంలో నూతన విధానం ద్వారా యూరియా సరఫరా సజావుగా జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు.మొబైల్ నంబర్ లింకింగ్ లేకపోతే ఏఈవో దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.పట్టాలేని రైతులు రైతులు తప్పనిసరిగా ఏఈఓ దగ్గర నమోదు చేసుకోవాలని చూచించారు.యూరియా లభ్యతపై ఎటువంటి ఆందోళన చెందవద్దని అన్నారు.రైతులకు ఎలాంటి అవసరమున్నా వెంటనే సంబంధిత ఏఇఓలను సంప్రదించాలని రైతులకు చూచించారు.ఈ కార్యక్రమంలో కంబాలపల్లి,మిర్యాలపెంట గ్రామ పంచాయతీల సర్పంచ్ లు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ హయాంలోనే తొర్రూరు సమగ్ర అభివృద్ధి

## పద్మ కిషన్ నాయక్ ను గెలిపించండి.

## కార్ గుర్తు కు ఓటు వేయండి.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు: ఫిబ్రవరి 4 (నేషనలిస్ట్ వాయిస్)**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తొర్రూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందిందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,స్పష్టంచేశారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తొర్రూరు మున్సిపాలిటీ 12వ వార్డులో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పద్మకిషన్‌కు మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ కాంగ్రెస్ పార్టీ ప్రజలను “420 హామీలతో” మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని, ముఖ్యంగా గ్యాస్ సిలిండర్ సబ్సిడీ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆయన పేర్కొన్నారు. రైతు బంధు, రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు కేసీఆర్ అని ప్రజలకు వివరించారు.ప్రచారంలో భాగంగా,కాంగ్రెస్,మోసపూరిత హామీల అమలుపై బతుకమ్మ ఆడి వినూత్నంగా నిరసన తెలిపారు. అలాగే, ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను వారి “దొంగ హామీల”పై నిలదీయాలని ప్రజలకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, ముఖ్యంగా 12వ వార్డు అభ్యర్థి పద్మకిషన్‌ను పెద్ద మెజారిటీతో గెలిపించాలని ఎర్రబెల్లి దయాకర్ రావు విజ్ఞప్తి చేశారు.



# ఆసిఫాబాద్ మున్సిపాలిటీ 2వ వార్డులో సుగుణక్క ప్రచారం

**జన్నారం 4జనవరి (నేషనలిస్ట్ వాయిస్**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 2వ వార్డులో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు తో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెంగ్రే మోహన్ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.









# తపాలాపూర్ లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమం

**జన్నారం 4జనవరి (నేషనలిస్ట్ వాయిస్ )**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చెన్నారం మండల పరిధిలోగల బాలాపూర్లో అను కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉమాశ్రీ ప్రభుత్వ వైద్యురాలు జన్నారంఆదేశాల మేరకు తపాలపూర్ గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. క్యాన్సర్ బారిన పడకుండా ఆహారపు అలవాట్లు ధూమపానం మద్యపానం చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఎన్సిడి కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ వ్యాధి నీ ముందస్తుగా నిర్ధారించడం జరుగుతుందని. 14 ఏళ్ల వయసు విద్యార్థులకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని. అలాగే మహిళలు మామోగ్రఫీ, పాప్ స్మియర్ ,పరీక్షలు చేయించుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కొల్లూరి కమలాకర్ హెల్త్ అసిస్టెంట్ మాధవి ఏఎన్ఎం రమేష్ పంచాయతీ కార్యదర్శి , లలిత, విజయ ఆశా కార్యకర్త లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,.సీ.పీ

**కరీంనగర్: నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 5న కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో బహిరంగ సభకు హాజరు కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జిల్లా అధికారులతో కలిసి బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు.

చొప్పదండి మండలం గుమ్లాపూర్ పరిధిలోని ప్రాంతాన్ని సీఎం సభాస్థలిగా ఎంపిక చేసిన నేపథ్యంలో కలెక్టర్ , సీ.పీ క్షేత్రస్థాయిలో ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, వేదిక తదితర వాటి ఏర్పాట్లను నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని అన్నారు. ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు.





# మచ్చ సురేష్ మచ్చ లేని సురేష్

## ఐదో వార్డ్ కౌన్సిలర్ గా గెలిపించండి

## బి ఆర్ ఎస్ అభ్యర్థుల ను గెలిపించండి

## మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరాలి

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు ఫిబ్రవరి 04(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూర్ మున్సిపల్ పరిధిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటింటి ప్రచారం చేస్తూ ఐదవ వార్డు లో టిఆర్ఎస్ అభ్యర్థి మచ్చ సురేష్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఐదవ వార్డ్ ఓటర్లను కోరారు. చాముర్రాఫ్ అధ్యక్షునిగా రెండ వ సారి గెలిచి వ్యాపారస్తులకు చేదోడు వాదోడుగా ఉన్న మచ్చ సురేష్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నాడని మచ్చ సురేష్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేసినారు. ఓటర్లు మచ్చ సురేష్ కు జై కొడుతూ సురేష్ కార్ గుర్తుకు ఓటేస్తామని అన్నారు. అభ్యర్థి సురేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి తొర్రూర్ లో ప్రజా జీవితంలో ఉన్నానని రెండుసార్లు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా ఎన్నికై చాంబర్ అభివృద్ధికి తోడ్పడ్డానని, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని ఐదో వార్డ్ అభివృద్ధి తమ ధ్యేయమని, ఐదో వార్డ్ అభివృద్ధి కొరకు ఎవరితోనైనా పోరాడతానని, ప్రజల అభివృద్ధి కోసం వార్డు అభివృద్ధి,కోసం,పాటుపడతానని ప్రజలకు వాగ్దానం చేసినారు. ఐదో వార్డు ప్రజలు ఎవరికి ఎప్పుడు ఏ కష్టం ఆపద వచ్చిన వచ్చి ప్రత్యక్షంగా కలవగలరని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మచ్చ సురేష్ ఐదో వార్డు ప్రజలతో అన్నారు. పెన్షన్లు గాని ఇల్లు లేని వారికి ఇల్లు కానీ, ఏ ఆపద వచ్చిన కలవండి, మీ సమస్యలు నా సమస్యగా పరిష్కరిస్తా.కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.



# చదవండి విజేతలుగా నిలవండి

## విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయూత

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మండల

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

## యూనిట్ మేనేజర్ రాజా గౌడ్.

**నేషనలిస్ట్ వాయిస్/చేగుంట (వడియారం) ఫిబ్రవరి 4**

మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని సుచిత్ర బ్రాంచ్ ఆధ్వర్యంలో , 'వడియారం' గ్రామంలో,జిల్లా పరిషత్ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు ప్రధానో పాధ్యాయులకు అవగాహన కల్పించారు. పదవ తరగతి లో జిల్లాస్థాయి, మండల స్థాయిలో, ప్రతాపంగా నిలిచిన విద్యార్థులకు శ్రీరామ ఫైనాన్స్ కంపెనీ యజమాని తరుపున 1లక్ష రూపాయలు, 2 లక్షల రూపాయలు ,10 వేయి రూపాయలు, మనీ ప్రైస్ ఇస్తామని విద్యార్థులకు భరోసా కల్పించారు. కంపెనీ వారు విద్యార్థులకు మనీ ప్రైస్ తోపాటు నగదు రూపాయలు విద్యార్థులకు అందించడం ఎంతో సంతోషకరమని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నీలావతి అన్నారు. కచ్చితంగా మా పాఠశాల నుండి మండల స్థాయిలో ఉత్తమ విద్యార్థులు ఎంపిక అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ముత్యాలరావు

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 4, (నేషనలిస్ట్ వాయిస్) :**

మండల ఎంపీడీవో గా జి ముత్యాలరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న ఎంపీడీవో మున్సిపల్ ఎన్నికల విధుల నిర్వహణపై వెళ్లడంతో ఇంచార్జ్ ఎంపీడీవో గా జిల్లా పరిషత్ ఉన్నత అధికారులు ఆయనను నియమించారు. ఈ సందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ పంచాయతీ ఉన్నతాధికారు లు తనకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని మండల అభివృద్ధికి శక్తి వంచన మేర కృషి చేస్తానని ఆయన తెలిపారు.



# కార్పొరేటర్ టికెట్ సుధాకర్ గౌడ్, మాధవరెడ్డిలకు ఇవ్వాలని తీర్మానం

- ఎమ్మెల్యే ఆశీర్వాదంతో అభ్యర్థులను గెలిపించుకొని తీరుతాం
- ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన నాలుగు బస్తీల పెద్దలు

**శంషాబాద్. ఫిబ్రవరి 4. నేషనలిస్ట్ వాయిస్.**

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో మైలార్ దేవ్ పల్లి, కాటేదన్ డివిజనులకు సంబంధించిన కార్పొరేటర్ టికెట్ ను బీసీ నేత, సీనియర్ నాయకుడు సుధాకర్ గౌడ్ కు కేటాయించి తమ బస్తీ నేతలకు ఈసారి ఒక్క అవకాశం కల్పించాలని పలువురు నేతలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని నేతాజీ నగర్ లో బుద్వేల్ రైల్వే స్టేషన్, వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ్ నగర్, నేతాజీ నగర్ కు చెందిన నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీనియర్ నాయకుడు సుధాకర్ గౌడ్ లేదా మాధవరెడ్డిలకు టికెట్ కేటాయించేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని ముక్తకంఠంతో కోరారు. దాదాపు 150 మంది బస్తి పెద్దలు తీర్మాణించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తమ కాలనీల అభివృద్ధి కోసం ఈసారి కార్పొరేటర్ టికెట్ ను బీసీ రిజర్వేషన్ ప్రకారం సుధాకర్ గౌడ్, జనరల్ రిజర్వేషన్ ప్రకారం మాధవ రెడ్డి లకు కేటాయించాలని తీర్మానం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 25 ఏళ్లుగా ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ ఆయన నాయకత్వంలో పని చేస్తున్నా నాయకులు సుధాకర్ గౌడ్, మాధవరెడ్డిలకు ఈ సారి తప్పకుండా టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు . ఏ ఎన్నికలు వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మా కాలనీలు అండగా నిలుస్తున్నాయని ఈసారి ఎమ్మెల్యే ఆశీర్వదించి తమ బస్తి వారికే టికెట్ కేటాయించేలా కృషి చేయాలని కోరారు. సుధాకర్ గౌడ్, మాధవరెడ్డి లకు ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకొని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ గౌడ్, మాధవరెడ్డి, సుధారర్ గౌడ్, కుమార్ యాదవ్, దత్తు, కరుణాకర్ గౌడ్, డా.కృష్ణ డా. మురళిజైపాల్, గణేష్ గౌడ్, నారాయణ, శివ, స్వామి గౌడ్, తిరుమల వెంకటేష్ గౌడ్, సురేష్ సాగర్, వెంకటేష్, శేఖర్, చిరంజీవి, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, గోపి, ఎల్లప్పు, యాదిరెడ్డి, బిమేష్ రెడ్డి, మన్నెంరెడ్డి, మల్లేష్, అంజయ్య. శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ బిపిన్ కు స్వాగతం పలికిన శ్రీధర్ యాదవ్

**శంషాబాద్. ఫిబ్రవరి 4. నేషనలిస్ట్ వాయిస్.**

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన నితిన్ బిపిన్ మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బుధవారం మహబూబ్నగర్ జిల్లాలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి విచ్చేసిన ఆయనకు బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి తదితర అగ్రనాయకులు స్వాగతం పలకడానికి విచ్చేశారు . ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో శంషాబాద్ నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు . బిజెపి జెండాలను చేత పట్టుకొని కటౌట్లతో స్వాగతం పలికారు.



# ఆదివాసీ గిరిజన కులస్తులు వెదురు ఉత్పత్తులతో అభివృద్ధి చెందడానికి కృషి చేయాలి

**జన్నారం4జనవరి (నేషనలిస్ట్ వాయిస్**

ఆదివాసి కులస్తులు వెదురు ఉత్పత్తులతో అభివృద్ధిని సాధించాలని జన్నారం అటవీ డివిజనల్ అధికారి రాశీమోహన్ సూచించారు. మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామంలో శిక్షణా పొందిన ఆదివాసులకు అటవీ శాఖ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన వెదురు ఉత్పత్తుల శిక్షణా కేంద్రానికీ బుధవారంఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుతున్న సమాజానికి అనుగుణంగా తక్కువ ముడి సరుకుతో ఎక్కువ ధర వచ్చే కళాకృతులు తయారు చేస్తే మార్కెటింగ్ అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఆసక్తితో కేంద్రాన్ని నిర్వహించుకునే వారికి తమ శాఖ సహాయం ఎల్లవేళల ఉంటుందని చెప్పారు. ఇంధనపల్లి రేంజి అధికారి జి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. వెదురు ఉత్పత్తుల కేంద్ర నిర్వహణకు తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని చెప్పారు. అటవీ రక్షణతో పాటు ఇలాంటి పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షణా కేంద్ర నిర్వహణకు తోడ్పడిన ఈడిఐఐ, హైటికాస్ స్వచ్ఛంద సంస్థలను ఆయన అభినందించారు. ఈడిఐఐ ప్రాజెక్టు మేనేజరు భూక్యా దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల మహిళలు నిర్వహించుకునే కుటీర పరిశ్రమలకు తమ సంస్థ పూర్తిగా తోడ్పాటు ఉంటుందని చెప్పారు. నాణ్యతగా వస్తువులను తయారు చేస్తే మార్కెటింగ్ కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ టైగర్ కన్సర్వేషన్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ బాపురెడ్డి మాట్లాడుతూ.. అటవీ రక్షణతో పాటు తమ సంస్థ జీవనోపాదులను గుర్తించి గ్రామీణా ఆదివాసుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆర్పీజీ సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ రవి కుమార్ మాట్లాడుతూ.. వెదురు గడలతో నైపుణ్యంగా తయారు చేసిన వస్తువులు బాగున్నాయని, కేంద్ర అభివృద్ధికి నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు. స్వచ్ఛంద సంస్థల కన్సల్టెంట్ చంద్రమోహన్ మాట్లాడుతూ.. వర్క్ షాపులో తయారుచేసే వస్తువులు నాణ్యతగా ఉంటే మార్కెట్లో ఎక్కువ ధర వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. హైటికాస్ ఉత్తర తెలంగాణ ప్రాంతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ఎనగందుల వెంకట్ మాట్లాడుతూ.. ఎలాంటి వ్యవసాయ భూములు లేని ఆదివాసి నాయకపోడ్ వర్గాన్ని తమ సంస్థ సర్వేలో వారి ఆర్థిక పరిస్థితులను గుర్తించి వెదురు ఉత్పత్తులపై శిక్షణను ఇప్పించినట్లు ఆయన చెప్పారు. ఇలాంటి పనులు చేస్తూ సమాజంలో నూతన ఒరవడిలో జీవన విధానంలోకి మారాలని సూచించారు. శిక్షణకు మరియు ఉత్పత్తి కోసం సహకరించిన అటవీశాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రెండు నెలల పాటు నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న మహిళలకు ధ్రువపత్రాలను అందజేశారు.






# ఘనంగా సామాజిక న్యాయ దినోత్సవం

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 4, (నేషనలిస్ట్ వాయిస్) :**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జీ, బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటాలకు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మనిధర్, రాజేశ్వరరావు, కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

**వెల్గటూర్ ఫిబ్రవరి 04 (నేషనలిస్ట్ వాయిస్)**

అనారోగ్యం తో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందిన వెల్గటూర్ మండలం లోని పసిగమ గ్రామానికి చెందిన కంటేం శ్రీనుకి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలెందర్ రెడ్డి ఆదేశాలు మేరకు ముఖ్యమంత్రి సహాయానిధి ద్వారా మంజూరైనా చెక్కును వారికి అందజేశారు. ఈ కార్యక్రమం లో గోపతి నరేష్ , బరుపాటి జనార్ధన్, బరుపటి మహేష్, అల్లం బుచ్చయ్య, కంటెం సత్తయ్య, బరుపటి చంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల మున్సిపల్ బిజెపికి అప్ప చెప్పండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4**

బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబెద్కర్ చౌరస్తా వద్ద బహిరంగ సభ లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ బి ఆర్ ఏస్ కు ఓటెందుకు వెయ్యాలి కేటీర్ ఓటుకు 5000ఇచ్చిన ఇస్తాడు, వర్షం వస్తే సంజీవయ్య నగర్, శాంతి నగర్, శ్రీనగర్ కాలనీ అంత వర్షం నీళ్ల తో మునిగి పోతుంది చివరికి కలెక్టరేట్ మునిగిపోతే జిల్లా కలెక్టర్ ట్రాక్టర్ లో వెళితే ఈ బి ఆర్ ఏస్ లీడర్ కేటీర్ జిల్లా కలెక్టరేట్ కట్టిస్తే బదనాం చేస్తున్నవాని కలెక్టర్ ను ట్రాన్స్ఫర్ చేయించుడు సిరిసిల్ల అభివృద్ధికి మొత్తం పైసలు కేంద్రం ఇస్తే ఈ బి ఆర్ ఏస్ లీడర్ కేటీర్ కొబ్బరికాయ కొట్టి పోతాడు, సిరిసిల్ల లో నేతన్నలు అధికంగా ఉంటే పోయి వేములవాడ లో యారన్ డిపో పెట్టించిండు యారన్ డిపోపె కమిషన్ కోసం పెట్టించిండు, ఈ రెండు సంవత్సరాలు కాంగ్రెస్ వాళ్లు టిఆర్ఎస్ వాళ్లు తిట్టుకోవడానికి సరిపోయింది. 29 కోట్ల రూపాయలు సిరిసిల్లకు ఇచ్చినం ఒక్కొక్కరికి 10,000 ఇచ్చినాము 44 లక్షలు వరద బాధితులకు ఇచ్చినం మోడీ ప్రభుత్వం ఏం చేసిందో బుక్కులు పెడుతున్నాం ఈ బిఆర్ఎస్ వాళ్లు ఇసుక దందాలు, ఒక్కొక్క కౌన్సిలర్ ను చుడండి ఎలా ఉండేవారు ఎలా ఉన్నారు ప్రజలు ఆలోచించలన్నారు, కేంద్రం 2లక్షల 40వేల ఇండ్లు ఇచ్చింది, మరి ఈ బి ఆర్ ఏస్ ఎం చేసింది అని అడిగితే నన్ను జైలు లో వేయించారు అరెస్ట్ చేశారు, నన్ను చాలా ఇబ్బంది పెట్టారు ఇప్పటికి కోర్టుల చుట్టూ తిరుగుతున్న అయినా నేను భయపడను అన్నారు. కానీ నేను అయ్యపేరు, తాత పేరు, చెప్పుకుని రాజకీయం లోకి రాలేదు ఈ సిరిసిల్ల అంబెడ్కర్ సాక్షి గా బహిరంగ చర్చ కు రా అని సవాలు విసిరారు నేను వచ్చినాక మళ్ళీ సిరిసిల్ల కు కేటీర్ వస్తాడు నన్ను టార్గెట్ చేస్తే మళ్ళీ వస్తాను నువ్వు తెచ్చిన నిధులు ఎంతోనేను తెచ్చిన నిధులు ఎంతో బయట పెడుదాం రా అన్నారు. బి ఆర్ ఏస్ పార్టీ కార్యకర్తలు అన్యాయం చేస్తే మీకు అండగా బీజేపీ పార్టీ ఉంటుంది మళ్ళీ కేటీర్ సిరిసిల్ల లో పోటీ చేయడట ఇక ఈ కాంగ్రెస్ వాళ్ళ నోరుకు మొక్కా లే కాంగ్రెస్ గెలిస్తే కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తాను అన్నాడు ఇచ్చాడా..అక్క అని మహిళలను అడిగితే ఇవ్వలేదు అని చేతులు ఉపారు.



పోనీ మహిళలకు 2500 ఇస్తాను అన్నాడు ఇచ్చాడా... అక్క అని అడిగితే ఇవ్వలేదు అని మహిళలు సమాధానం చెప్పడంతో మరి కాంగ్రెస్ కు ఎందుకు ఓటయాలె మీరే చెప్పండి అందుకే సిరిసిల్ల మున్సిపల్ ను బీజేపీ కి అప్పజేప్పండి అభివృద్ధి అంటే ఏందో చూపిస్తాం బి ఆర్ ఏస్ కాంగ్రెస్ కు ఈ అంబెద్కర్ సాక్షిగా ప్రమాణం చేసే దమ్ముందా.. కానీ బీజేపీ కి దమ్ముంది బీజేపీ అభ్యర్థుల వద్ద పైసలు లేవు కావచ్చు కానీ అభివృద్ధి చేసే దమ్ముంది. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థులతో సిరిసిల్ల అంబెద్కర్ సాక్షిగా ప్రమాణం చేయించారు. బీజేపీ అభ్యర్థులు నేను... అని దేశం కోసం, ధర్మం కోసం, బీజేపీ లోనే కొనసాగుతానని నిరంతరం పార్టీ కోసం అంకిత భావంతో ఉంటానని నా తల్లిదండ్రుల సాక్షిగా అని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, బీజేపీ జిల్లా కార్యదర్శి కర్నె హరీష, రేవంత్,మోర రవి, కోడం రవి, బీజేపీ పార్టీ అభ్యర్థులు, వివిధ మండలాల బీజేపీ అధ్యక్షులు, ఇంచార్జి లు, కార్యకర్తలు, మహిళలు భారీ గా తరలి వచ్చారు.

# 1వ వార్డు అభ్యర్ధి ఎలుక తిరుపతి కి లభిస్తున్న ఆదరణ

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4**



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల లోని రగుడు గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు తెచ్చి అభివృద్ధికి పాటు పడతానని ఎలుక తిరుపతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేస్తున్నాడు సానుకూలంగా స్పందించిన ఓటర్లు తప్పకుండ కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తామని తెలిపినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో ప్రజలు సానుకూలంగా ఉన్నట్లు ఎలుక తిరుపతి తెలిపారు రగుడు గ్రామాన్ని ఆదర్శం గా తీర్చి అటు చంద్రంపేట జ్యోతి నగర్ లో మురికి కాలువలు రోడ్లు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుంది కనుకే ఇంటి ఇంటికి వెళ్లి ఓటు అభ్యర్థించగా ఆశీర్వదిస్తూ భరోసా నిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమం లో 1వ వార్డు అభ్యర్థి ఎలుక తిరుపతి మాజీ ఉప సర్పంచ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చేయూత

**దండేపల్లి పిబ్రవరి-04(నేషనలిస్ట్ వాయిస్ )**

దండేపెల్లి మండలంలోని తాళ్లపేట గ్రామంలో ఇటీవల దుర్గం సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందాగా 5 వ రోజు పెద్దకర్మ కార్యక్రమానికి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు డీసీసీ మాజీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జిల్లా ఆదేశానుసరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ యూత్ అధ్యక్షులు ఆకుల దుర్గ ప్రసాద్ గారు,10 వ వార్డు మెంబర్ ఆకుల రామయ్య గారు 75 కేజీల బియ్యం అందజెసి ఔవదర్యాన్ని చాటారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గం రవి, వార్డు మెంబర్ లింగన్న, రాంచందర్, నరేష్, రాజన్న ఉన్నారు.



# బీజేపీలో ప్రతిజ్ఞా పర్వం

- గెలిచిన తరువాత పార్టీ వీడను
- బీజేపీలోనే ఉంటా...కరీంనగర్ ప్రజలకు అంకిత భావంతో సేవ చేస్తా
- బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులతో ప్రతిజ చేయిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

అయారాం గయారాం సంస్కృతితో రాజకీయాలు కంపుకొడుతున్న ఈ తరుణంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులతో గత రెండ్రోజులుగా వినూత్న రీతిలో ప్రతిజ చేయిస్తున్నారు. గెలిచిన తరువాత పార్టీని వీడబోనని, పార్టీకి అంకిత భావంతో పనిచేస్తానని, కరీంనగర్ అభివృద్ధితోపాటు దేశం కోసం, సమాజం కోసం పనిచేస్తానని ప్రతిజ చేయిస్తున్నారు. తొలిరోజు తొలిరోజు కిసాన్ నగర్, కాపువాడ మారుతీనగర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో 5 డివిజన్ల బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ చేయించిన బండి సంజయ్... ఈరోజు కోతిరాంపూర్ చౌరస్తా, పాత లేబర్ అడ్డా వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో... 9, 39. 40, 62, 63, 64 డివిజన్లలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ చేయించడం గమనార్హం.

**ఏమని ప్రతిజ చేయించారంటే...**

.అనే నేను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తానని, దేశం కోసం, సమాజం కోసం, ధర్మం కోసం పనిచేస్తానని, గెలిచిన తరువాత భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతానే తప్ప ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రసక్తే లేదని, నిరంతరం పార్టీ కోసం నిబద్ధతతో నిజాయితీతో అంకిత భావంతో పనిచేస్తానని దైవ సాక్షిగా, నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం చేస్తున్నా.

# మగ్గంపూర్ మెయిన్ రోడ్డు దగ్గర పైప్ లైన్ లీకేజీ పనులు పూర్తి

## గ్రామ సర్పంచ్ పార్వతమ్మ

**నాగర్ కర్నూల్ 04 నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల పరిధిలోని మగ్గంపూర్ గ్రామం లో మెయిన్ రోడ్డు దగ్గర పైప్ లైన్ లీకేజీ గత మూడు నాలుగు నెలల నుంచి లీకేజీ కావడంతో సర్పంచి పార్వ తమ్మ ప్రత్యేకంగా చొరవ చూపించి పైప్ లైన్ లీకేజీ పనులు పూర్తి చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథకు సంబం ధించిన వర్కర్లు గ్రామ పంచాయతీ వర్కర్లు పంచాయతీ కార్యదర్శి శివకుమార్ పర్యవేక్షించడం జరిగింది. త్రాగునీటి సమస్య తలెత్తకుండా బాగు చేపించిన సర్పంచికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# భగీరథ నీటి సరఫరా పరిశీలన సంతృప్తి

## - ఇంట్రా ఏ ఈ ఎస్.కె అక్బర్ పాష

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04 ,నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండల పరిధిలోని అవుస లీకుంట గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాను బుధవారం ఏ ఈ. ఎస్. కె అక్బర్ పాష పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్పెషల్ డ్రైవ్ డ్రింకింగ్ వాటర్ లో భాగంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రయ్య, గ్రామస్తులు స్వామి, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.





# మదనాపురం గ్రామంలో బోరు రిపేర్ బాగు చేయడం

## గ్రామ సర్పంచ్ మాధవరం గోవర్ధన్ రావు

**నాగర్ కర్నూల్ 04 నేషనలిస్ట్ వాయిస్**

తెల్కపల్లి మండల పరిధిలోని గోలగుండం గ్రామపంచాయతీ పరిధిలో మదనాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ బోరు నడవకపోవడంతో గ్రామ సర్పంచ్ మాధవరం గోవర్ధన్ రావు బుధవారంరిపేర్ చేపించి తాగునీటి సమస్య పరిష్కరించడం జరిగింది. వెంటనే స్పందించి సర్పంచు బాగు చేసినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా!!

- సేవ చేసే భాగ్యాన్ని కల్పించండి
- ఆరవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా!
- కాంగ్రెస్ పార్టీ ఆరవవార్డు కౌన్సిలర్ అభ్యర్థి
- బాకం సాయికిరణ్

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-04 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్, మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డు నుండి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, సేవ చేసే భాగ్యాన్ని కల్పించండి. ఆరవ అవార్డును ఉత్తమ వార్డుగా దిద్దుతానని కాంగ్రెస్ పార్టీ ఆరవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భాకం సాయికిరణ్ బుధవారం ఇంటింట తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు, మాట్లాడుతూ యువకుడిగా విద్యావంతునిగా సేవ చేయాలన్న లక్ష్యంతో మీ ముందుకు వస్తున్న భాకం సాయికిరణ్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకొన్నారు. ఆరవ వార్డులో ప్రచారాన్ని ఉదృతం చేసి మహిళలను వృద్ధులను యువకులను ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో, న్యాతరి దేవేందర్, ఆరేపల్లి కిరణ్, ఆరెపల్లి హేమన్ రాజు, ఆరేపల్లి సోహన్ రాజు, కోట సమ్మయ్య, కోట శ్రీనివాస్, న్యాతరి దుర్గయ్య, ఓగుల రాజేందర్, గాదే సంపత్ రెడ్డి, కప్పల ప్రవీణ్, న్యాతరి శంకర్, కల్వల శ్రీనివాస్, తో పాటు తదితరులు పాల్గొన్నారు..





# గౌరిపల్లి గ్రామ పంచాయతీలో మహిళా సంఘం భవనం నిర్మాణానికి శంకుస్థాపన

## సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ నాయక్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 04 ,నేషనలిస్ట్ వాయిస్**

గౌరిపల్లి గ్రామ పంచాయతీలో మహిళా సంఘం భవనం శంకుస్థాపన గౌరిపల్లి: గౌరిపల్లి గ్రామ పంచాయతీలో మహిళా సంఘం భవనం శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కేతావత్ కళ్యాణ్ నాయక్,ఉపసర్పంచ్ రమేష్ యాదవ్ . ముఖ్య అతిథులుగా హాజరై భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ఈ భవనం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు ఇది కేంద్రబిందువుగా నిలుస్తుందన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సివిల్ సప్లై గోదాం హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ .బాలయ్య

**కల్వకుర్తి ఫిబ్రవరి 04 న్రేషనలిస్ట్ వాయిస్**

బిజెపి కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సివిల్ సప్లై గోదామ హమాలీలను పాల్గొంటామని తెలియజేస్తూ సివిల్ సప్లై స్టాక్ పాయింట్ కల్వకుర్తి గోదాం ఇన్చార్జి శశిధర్ రావు సార్ కు సమ్మె నోటీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు ఇవ్వటం జరిగినది. ఈ సందర్భంగా సివిల్ సప్లై గోదాము మోహమాలి రాష్ట్ర అధ్యక్షులు నూకం బాలయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ బడా పారిశ్రామికవేత్తలకు దేశ సంపద దోషి పెడుతూ అసంఘటితరంగా కార్మికులకు రైతులకు వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే చట్టాలను అమలు చేయాలని చూస్తున్నదని ముఖ్యంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి గత సంవత్సరం నవంబర్ నుంచి అమల్లోకి తేవటాన్ని కార్మికులు తీవ్రంగా వ్యతిరేకత తెలుపుతున్నారని వాటిని వెనక్కి తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా వామపక్షాల పోరాటంతో తెచ్చినటువంటి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేసి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని, నూతన విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో యూనియన్లకు అతీతంగా మరియు ఎలాంటి యూనియన్ లేని కార్మికులు కూడా హమాలీ ఆటో వన నిర్మాణం తదితర అసంఘటిత రంగా కార్మికులు రైతులు వ్యవసాయ కీలులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి,ఆంజనేయులు సివిల్ సప్లై గోదాం హమాలీ యూనియన్ నాయకులు జంగయ్య యాదయ్య పర్వతాలు బీరయ్య కృష్ణ నరేష్ మల్లేష్ పాల్గొన్నారు




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656